




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 301, పేజీలు - 08

సోమవారం, ఫిబ్రవరి 12, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati









## ఎమ్మెల్యేల చేరికలపై
# రేవంత్ దృష్టి.?

### - మర్యాదపూర్వక భేటీల వెనుక రహస్యం ఏమిటి.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వక భేటీలు అవుతున్న ఎమ్మెల్యేలపై రాజకీయవర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారిపై సొంత పార్టీలోనూ పుకార్లు ప్రారంభమయ్యాయి. దీనిపై రేవంత్ రెడ్డి భిన్నంగా స్పందించారు. వారెవరూ పార్టీ మారే ఉద్దేశంతో తన వద్దకు రావడం లేదని తాను కూడా వారిని అందు కోసం కలవలేదని చెబుతున్నారు. వారిపై బీఆర్ఎస్ అనుమానాలు పెంచుకుంటే తనకేం సంబంధం లేదన్నారు. చివరికి జగ్గారెడ్డి తమతో ఇరవై మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని అన్న మాటల్ని కూడా లైట్ తీసుకున్నారు. వారెవరో జగ్గారెడ్డి పార్టీ దృష్టికి తీసుకొస్తే పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ప్లాన్ ఏమిటన్నది రాజకీయవర్గాలకు అంతు చిక్కడం లేదు.

**ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్న ఆసక్తితో లేని రేవంత్ రెడ్డి**

నిజానికి ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్న ఆసక్తితో రేవంత్ రెడ్డి లేరు. గతంలో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ పార్టీలో విలీనం చేసుకున్నారు.

6లో ▶

## ఢిల్లీలో ఉద్రిక్తత తీవ్రం

### - 144 సెక్షన్ విధింపు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేయడానికి ఉద్దేశించిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా మరోసారి ఉత్తరాది రైతులు ఉద్యమించనున్నారు. దీనికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నారు. 2021లో రైతుల ఆందోళన రోజుల తరబడి సాగిన విషయం తెలిసిందే. దేశ రాజధాని సరిహద్దుల్లో నిరసన దీక్షలను

6లో ▶

## ఆ అంశంపై
# అధికార పక్షం రెడీ'

### - నేడు అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్సస్ కాంగ్రెస్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణా నీటిని ఏ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దోచి పెట్టిందో అసెంబ్లీ వేదికగా స్పష్టత ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం ప్రజాభవన్‌లో నీటిపారుదల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో పవర్పాయింట్ప్రజెంటేషన్ఇచ్చారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్

6లో ▶

# ఉద్యోగ సంఘాలకు ఏపీ ప్రభుత్వ ఆహ్వానం

### - ఎన్నికల వరాలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో పెండింగ్ హామీల కోసం ఉద్యమం దిశగా ఉద్యోగ సంఘాలు సిద్ధం అవుతున్నాయి. ఈ సమయంలోనే ప్రభుత్వం నుంచి ఉద్యోగ సంఘాలకు ఆహ్వానం అందింది. ఎన్నికల సమయంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే పీఆర్సీ ఏర్పాటు పైన నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం తాజా చర్చల ద్వారా సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న అంశాల పరిష్కారం పైన నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

**ఉద్యోగుల ఆందోళన**

ఎన్నికల వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయంగా పాలనా పరంగా వరుస నిర్ణయాల ప్రకటనకు సిద్ధమవుతోంది. ఏపీలో ఉద్యోగుల సమస్యల సుదీర్ఘ కాలంగా పరిష్కారం కాలేదు. దీంతో, పలు సందర్భాల్లో ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచుతున్నాయి. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల పైన హామీలు ఇస్తున్నారు కానీ, అమలు చేయటం లేదంటూ ఉద్యోగ సంఘాల నేతలు నిరసనకు సిద్దం అవుతున్నారు. దీంతో, ప్రభుత్వం అలర్ట్ అయింది. చర్చలకు ఆహ్వానించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం ఉద్యోగ సంఘాలతో నేడు చర్చలకు సిద్ధమైంది. గతంలో ఇచ్చిన హామీల అమలు గురించి ఈ భేటీలో చర్చించే అవకాశం ఉంది.

**నిరసనల దిశగా**

ఉద్యోగులకు డీఏలతో పాటుగా బకాయిలు పెద్ద మొత్తంలో చెల్లించాల్సి ఉంది. గతంలో జరిగిన చర్చల ద్వారా ఆర్థికేతర అంశాలను ప్రభుత్వం పరిష్కరించింది. ఆర్థిక పరమైన అంశాలు ఇంకా పరిష్కారం కాలేదు. దీంతో, ఈ బకాయిల పైన ఉద్యోగ సంఘాలు పట్టు బడుతున్నాయి. ఉద్యోగ



సంఘాల నేతలు చెబుతున్న సమాచారం మేరకు దాదాపు రూ 6,700 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉంది. సరెండర్ లీవుల నగదుతో పాటుగా ఇతర బకాయిలు చెల్లించాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స చేయడానికి నెట్వర్క్ ఆస్పత్రులు నిరాకరిస్తున్నాయని వాపోతున్నారు. ఇక, ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోగా తమ సమస్యలను పరిష్కరించుకొనేందుకు ఉద్యమ కార్యాచరణ ప్రకటించేందుకు సంఘాలు

6లో ▶

# కేసీఆర్.. ఏ ముఖం పెట్టుకుని వస్తారు.?

### - విరుచుకుపడ్డ కోమటిరెడ్డి బ్రదర్స్



**నల్గొండ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కోమటిరెడ్డి సోదరులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని నల్గొండకు వస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రానికి అన్యాయం చేసిందే కేసీఆర్ అని విమర్శించారు. ఫిబ్రవరి 13న బీఆర్ఎస్ సభకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతామని ఆయన ప్రకటించారు. మరోవైపు, రాజకీయాలకు అతీతంగా అందరూ కేసీఆర్ నిర్వహించే సభను బహిష్కరించాలని పిలుపునిచ్చారు మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. కేసీఆర్ ప్రభుత్వం అప్పులు మిగిల్చి వెళితే.. బడ్జెట్‌లో 13 శాతం అప్పుల చెల్లింపులకే పోతుందని రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం అంకెలు, మాటల గారడీతో కాలం వెల్లదీసిందన్నారు. తాము ప్రవేశపెట్టిన బడ్జెట్ గొప్పగా ఉందన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు సూపర్ గేమ్ ఛేంజర్‌గా మారబోతోందన్నారు. తెలంగాణకు తలమానికంగా మారుతుందన్నారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వల్లే ఆర్ఆర్ఆర్ ఆలస్యమైంద న్నారు.ఎస్ఎల్బీసీని నిర్లక్ష్యం చేసి నల్గొండ జిల్లాను ఎండబెట్టింది కేసీఆర్ అని విమర్శించారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. జగన్‌తో కుమ్మక్కై కృష్ణా జలాల వాటాలో తెలంగాణకు

6లో ▶

## బాల్క సుమన్‌కు
# నోటీసులు

### - రేవంత్‌ను తిట్టిన ఎఫెక్ట్



**మంచిర్యాల (ప్రశ్న న్యూస్)** భారత్ రాష్ట్ర సమితి అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సర్వత్రా విమర్శలు వెలరేగుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు ఆయనపై మండిపడుతున్నారు. నిప్పులు చెరుగుతున్నారు. మాటలదాడికి దిగారు. తాజాగా- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చెన్నూర్ మాజీ శాసన సభ్యుడు బాల్క సుమన్..

6లో ▶

## జగన్ ఓ నియంత, త్వరలోనే
# గద్దె దింపుతా

### - నగరి సభలో షర్మిల ఫైర్

- రోజా ఇలాకాలో నిప్పులు చెరిగిన షర్మిల
- రోజమ్మా.. నోరుంది కదా అని పారేసుకోవద్దని హితవు
- పక్క రాష్ట్రంలో ఇలా మాట్లాడినవాళ్లు ఓడిపోయి కూర్చున్నారని ఎద్దేవా
- రేపు మీ పరిస్థితి కూడా అంతేనని స్పష్టీకరణ



**చిత్తూరు (ప్రశ్న న్యూస్)** ఏపీకి ప్రత్యేక హెూదా రాని కారణంగా ఎంతో నష్టపోయామని, లేకపోతే వేల ఉద్యోగాలు వచ్చేవని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ ఓ నియంత అని, త్వరలోనే గద్దె దింపుతానంటూ నగరిలో

6లో ▶

## కారు దిగి..
# కాంగ్రెస్ వైపుకు బొంతు.?

### - రేవంత్ రెడ్డితో బొంతు రామ్మోహన్ భేటీ - బీఆర్ఎస్‌కు షాకిస్తారా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ నేత, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. మల్కాజిగిరి ఎంపీ టికెట్ ఆశిస్తున్న ఆయన ఇదే విషయమై రేవంత్ ను కలిసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రామ్మోహన్ పార్టీ మారుతారనే ప్రచారం జోరందుకుంది. గత కొంతకాలంగా బీఆర్ఎస్ పై రామ్మోహన్ అసంతృప్తిగా ఉన్నట్లు

6లో ▶

## 17 నియోజకవర్గాల్లో
# బీజేపీ బస్సు యాత్రలు

### - కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో తెలంగాణ బీజేపీ ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. అంతేగాక, విజయ సంకల్ప యాత్రలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 1025 కిలోమీటర్ల మేర ఐదు బస్సు యాత్రలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆదివారం యాత్రకు

6లో ▶

# టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే ఏటా డీఎస్సీ

- ఇచ్ఛాపురం నుంచి మొదలైన నారా లోకేష్ శంఖారావం యాత్ర
- వైఎస్ జగన్ మీద సెటైర్లు పేల్లిన నారా లోకేష్
- అధికారంలోకి వస్తే ఏటా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ

6లో ▶



# ప్రశ్నార్థకంగా రాజయ్య పొలిటికల్ ఫ్యూచర్

## - మాజీ డిప్యూటీ సీఎంకు అన్నీ అడ్డంకులే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటకొండ రాజయ్య రాజకీయ భవిష్యత్తు రెంటికి చెడ్డ రేవడిలా తయారైంది. ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన రాజయ్య.. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ లో రాజయ్య చేరికకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. గత ఏడాది డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజయ్యకు గులాబీ పార్టీ టికెట్ ఇవ్వకుండా కేటాయించారు. టికెట్ కు బదులు రాష్ట్ర రైతుబంధు చైర్మన్ పదవి ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి కావడంతో రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారం కోల్పోవాల్సి వచ్చింది. టికెట్ రాకపోవడంతో తాటికొండ రాజయ్య వరంగల్ ఎంపీ కోసం ప్రయత్నాలు చేశారు. ఎంపీ టిక్కెట్ రాదని తెలుసుకున్న రాజయ్య బీఆర్ఎస్ పార్టీ, పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్ లపై ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా రోజు ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని చెబుతానని రాజయ్య మీడియాతో చెప్పారు. ఇంతలో సీన్ రివర్స్ అయ్యింది.

### మహిళా నేతల నిరసన

రాజయ్యను కాంగ్రెస్ పార్టీలో తీసుకోవద్దని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలోని ఆయా మండల పార్టీ అధ్యక్షులు అధిష్టానానికి విన్నవించుకున్నారు. అంతటితో ఆగకుండా రెండురోజుల క్రితం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ లోని కాంగ్రెస్ భవన్ ఎదుట ఆందోళన చేశారు. కామాంధుడైన రాజయ్యను ఎట్టి పరిస్థితుల్లో పార్టీలోకి తీసుకురావద్దని అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహలతో రాజయ్య మంతనాలు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి ఒకే చెప్పారు. అయితే నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నుంచి వ్యతిరేకత ఎదురవడంతో పాటు వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు రాజయ్య పై విముక్త వ్యక్తం చేస్తున్నారు. అయినా రాజయ్య తన ప్రయత్నాలను ఢిల్లీ కేంద్రంగా కొనసాగించిన ఢిల్లీ పెద్దలు మొహం చాటేసినట్లు సమాచారం. దీంతో రాజయ్య రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

### తొలుత కాంగ్రెస్ లోనే..

2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మన వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం నుంచి తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ ఉద్యమం ఎగిసిపడుతుండడంతోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరిగే పరిస్థితి లేకపోవడంతో అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తాటికొండ రాజయ్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ లో చేరారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల తో పాటు 2014, 2018 ఎన్నికల్లో స్టేషన్ ఘన్పూర్ నుండి గెలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో రాజయ్య తొలి ఉపముఖ్యమంత్రి పదవి వరించింది. అయితే కొద్ది రోజులకే వివిధ ఆరోపణలు ఎత్తడంతో పార్టీ అధినేత కేసీఆర్ రాజయ్య పదవికి రాజీనామా చేయించారు. దీంతో రాజయ్య ఎమ్మెల్యేకే పరిమితమయ్యారు. రాజయ్య పై సొంత పార్టీకి చెందిన మహిళ లైంగిక ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి.

# సీతాఫలమండిలో అక్రమ నిర్మాణాల జోరు

- రెండు నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేయని అధికారులు
- ఉన్నతాధికారుల మౌనం కిందిస్థాయి అధికారులకు ఆర్థిక లాభం
- టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతితో జిహెచ్ఎంసి ఆదాయానికి గండి
- సిబ్బంది చేతివాటం అధికారులకు వాటాలకు రూపం



**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గంలో అవినీతి అక్రమాలకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు అధికారులు రాజకీయ నాయకులు. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి అధికారులకు కావలసింది కేవలం లంచాలు మాత్రమే అన్నట్లుగా మారింది పరిస్థితి. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఒకపక్క జీతాలు మరోపక్క లంచాలు హాయిగా అక్రమ సంపాదనతో కాలం గడిపేస్తున్నారు అధికారులు కానీ జిహెచ్ఎంసి కి రావలసిన ఆదాయాన్ని మాత్రం పూర్తిగా గండి కొడుతున్నారు. మరి నెల నెల జీతాలు ఎలా ఇస్తారో అన్న కనీస విజ్ఞత కూడా లేకపోవడంతో అధికారులు స్వార్థానికి మరిగి అక్రమ నిర్మాణాలు భారీగా ప్రోత్సహించి అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి లోనే సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆరు అంతస్తుల కు ఏమైనా ప్రత్యేక అనుమతులు ఇస్తున్నారా అన్నది నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. సీతాఫలమండి డివిజన్ పరిధిలో నామాల గుండు నందు ఏకంగా ఆరు అంతస్తుల అక్రమ నిర్మాణం దర్శనమిస్తున్న అధికారులు మాత్రం మౌనం వహించడం వెనకాల ఆర్థిక లావాదేవీలే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీతాఫలమండి నామాల గుండులో పక్కింటి నెంబర్ 11- 2- 473/ఎ, అనుమతులకు విరుద్ధంగా ఏకంగా ఆరు అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు 2 నోటీసులు జారీ చేసి మౌనం వహించడం విడ్డూరంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాక్ ఇంజనీర్లు నోటీసులు కూడా జారీ చేయకుండా ఏం డ్యూటీ చేస్తున్నారని రాజకీయ నాయకుల అండదండలు ఉంటే అక్రమ నిర్మాణాలు చేసుకోవడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు రెడ్ కార్పెట్ వేయడం వాళ్ళ అవినీతికి నిదర్శనమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన ఈ అక్రమ నిర్మాణం పై సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుని వెంటనే కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అన్నదమ్ముల మధ్య చెలరేగిన ఘర్షణ హత్యకు దారితీసింది

- హైదరాబాద్ నగరంలో భూమి విలువలు ఆకాశాన్ని అంటడంతో రక్తసంబంధం, పేగు బంధాన్ని మరిచి హత్యలకు పాల్పడుతున్నారు
- ఈ సంస్కృతి పల్లెల్లో కూడా పాకి , పదింతలు పెరిగిన ఆస్తి కోసం అయిన వాళ్లను అంతం చేస్తున్నారు
- మరికొందరు ఓ అడుగు ముందుకేసి కిరాయి గుండాలకు"సుపారి"ఇచ్చి మరి అంతం మొందిస్తున్నారు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఏ మూల చూసినా జాగల ధరలు ఆకాశాన్ని అంటడంతో మనుషుల్లో మానవత్వం కరువై సొంత వాళ్ళు అని కూడా చూడకుండా ప్రాణాలు తీస్తున్నారు.గ్రామం నుంచి మొదలు కొని నగరం వరకు కేవలం స్థలాల విషయంలో ప్రజలు క్షణికావేశంలో మారణహోమంసృష్టిస్తున్నారు. ఉన్న చిరాస్థుల విలువ పేరిగినందుకు ఆనందంగా ఉండాలా,రక్త సంబంధాలు మరిచి కళ్ల ముందే కసాయోడిలా నరుకుంటుంటే కన్న తల్లుల కడుపుకోత వర్ణనాతీతం.ఈ నేపథ్యంలో నిన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఒకటవ వార్డులో ఉన్న చిన్న తొకట్ట న్యూ బోయిన్ పల్లిలో కొండికొండ శ్రీనివాస్ పై వినోద్ పెట్రోల్ పోసి నిప్పంటించారు. వివరాల్లోకి వెళితే న్యూ బోయిన్ పల్లి చిన్న తొకట్టలో కొండికొండ శ్రీనివాస్, కొండికొండ వినోద్ సొంత అన్నదమ్ములు వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా భూవివాదంలో గొడవలు జరుగుతున్నాయి. సమయం కోసం ఎదురు చూస్తున్న వినోద్ నిన్న సాయంత్రం నాలుగు గంటలకు శ్రీనివాస్ తో ఘర్షణ పడి పెట్రోల్ పోసి నిప్పంటించారు.విషయం గమనించిన స్థానికులు మంటల్లో కాలి గాయంతో బాధపడుతున్న శ్రీనివాస్ నుదుప్పటి తో మంటలు ఆర్పి, గాయాలతో ఇబ్బందులు పడుతున్న శ్రీనివాస్ ను గాంధీ ఆస్పత్రికి తరలించారు.అలాగే స్థానికులు బోయిన్ పల్లి పోలీసులకు సమాచారం అందించడంతో అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రత్యేక్ష సాక్షులను ద్వారా జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ ని "స్టేట్ మెంట్" రికార్డు చేసిన పోలీసులు.చికిత్స పొందుతున్న శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి ఆర తీసిన బోయిన్ పల్లి పోలీసులు.వైద్యులు ఇప్పుడేం చెప్పలేమని, అలాగే ఈ హత్య యత్నానికి పాల్పడిన వ్యక్తి వినోద్ పై కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా కొంగల శ్రీధర్ జన్మదిన వేడుకలు



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్ ) ఉప్పల్ నియోజకవర్గ ఉద్యమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు హైకోర్టు న్యాయవాది కొంగల శ్రీధర్ కురుమ జన్మదిన వేడుకలను ఉప్పల్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కొంగల శ్రీధర్ కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్న పథకాలను అమలు చేస్తున్నామని, కల్లబొల్లి మాటలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు రావని చెప్పిన మాట ప్రకారం తూచా తప్పకుండా ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచుకుంటామని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిక సుధాకర్, వినేష్ రెడ్డి, రవి రెడ్డి, అశోక్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కొండా బాల్ రెడ్డి



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) రామంతపూర్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షునిఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వరుసగా రెండోసారి గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా సత్యం, కోశాధికారిగా దేవేందర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా రమేష్, ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా కోటేశ్వరరావు, యూనియన్ ముఖ్య సలహాదారులుగా మాలాద్రి, శ్రీశైలం, కృష్ణ, ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ యూనియన్ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సభ్యులకి సమస్య వస్తే అందరము కలిసికట్టుగా సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రవి చారి, విజయ్, కృష్ణారెడ్డి, యాదగిరి చారి, అశోక్, పెంటయ్య, ఇమామ్ బాయ్, రాజు, రంగన్న, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పై బిజెపి జెండా ఎగరడం ఖాయం: రామిడి వెంకట్ రెడ్డి





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్ ను ప్రకటించాలని బిజెపి పార్టీ మేడ్చల్ జిల్లా ట్రేడ్ కామర్స్ సెల్ కన్వీనర్ రామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 ఫిబ్రవరి న ఈటెల రాజేందర్ పేరుతో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఆసక్తి ఉన్న క్రికెట్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొనాలని ప్రైజ్ మనీ లక్ష రూపాయలు గా, రన్నర్స్ ప్రైజ్ మనీ 30 వేల రూపాయలుగా, ప్రైజ్ మనీ పెట్టామని, ప్రతి మ్యాచ్లో మైన్ అఫ్ ద మ్యాచ్ అవార్డు ఉంటుందని, ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి, సాగర్ సతీష్ తెలిపారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం (ప్రశ్న న్యూస్ ) ఆదివారం ఏటూరునాగారం మండలం లోని బూటారం ఎలిషెట్టిపల్లి గ్రామాల మధ్య వాగు పై 4 కోట్ల 5 లక్షల రూపాయల నిధులతో హై లెవల్ వంతెన (బ్రిడ్జి) నిర్మాణానికి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల వల్ల జంపన్నవాగు పొంగడంతో ఎలిషెట్టిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం సరిగా లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 4 కోట్ల 5 లక్షల రూపాయలతో నిధులు కేటాయించి బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసినట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడిస్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ, విద్యారంగానికి బడ్జెట్ లో పెద్దపీట

- కేసీఆర్ చేను పనులు చేస్తున్నాం
- ఇక ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు
- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హఫీజ్



మెదక్ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అద్భుతంగా ఉందని ఆ పార్టీ మెదక్ బ్లాక్ అధ్యక్షుడు మహమ్మద్ హఫీజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది అన్నారు. నిధుల కేటాయింపులో ప్రభుత్వం వెనకా ముందు ఆలోచించకుండా సంక్షేమమే దృష్టిగా ముందుకు పోయిందని కొనియాడారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది అన్నారు. ఈసారి బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి తగిన న్యాయం చేశామని పేర్కొన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు చర్య తీసుకోవడం హర్షణీయమన్నారు. ఫలితంగా నిరుపేద వర్గాలకు విద్య చేరువైందని పేర్కొన్నారు. నూతన భవనాల నిర్మాణానికి 5000 కోట్ల రూపాయలు కేటాయించడం శుభసూచకం అన్నారు. రైతులకు కూడా తగిన న్యాయం జరిగేలా పనిచేస్తామన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం గర్వించదగ్గ విషయమన్నారు. సుమారు 53 వేల కోట్లు ఆరు గ్యారంటీలు అమలు కోసం కేటాయించారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు.

## ఘనంగా పాలకవర్గం వీడ్కోలు

### మాజీ సర్పంచ్ నరహరి కి సన్మానం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కౌడిపల్లి మండలం కొట్టాల గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ నరహరి, వార్డు మెంబర్ లక్ష్మీ వెంకటేశం లకు శాలువా పూలమాలతో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గత పది సంవత్సరాల కాలంలో మాజీ సర్పంచ్ నరహరి జిల్లాలోని ఎక్కడా లేనివిధంగా బిట్ల తాండ లో తండావాసుల కోసం ప్రభుత్వం నుంచి అందించే 35 డబుల్ బెడ్ రూమ్స్ అందజేసి ప్రజా నాయకుడిగా పేరు సంపాదించారు. దీంతోపాటు కొట్టాలా, లింగంపల్లి, తండాలలో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టి మరింత అభివృద్ధి చేకూర్చామని తెలిపారు. మాజీ సర్పంచ్ నరహరి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజలు తనకెంతో సహాయం చేస్తూ కలిసిమెలిసి ఉంటూ అభివృద్ధిలో తోడున్నారని గుర్తు చేశారు. గ్రామస్తుల కలిసికట్టుతోనే గ్రామంలో తండాలో అభివృద్ధి చేశానని దీనికి ప్రజలకు తన వంతు సేవలు అందించే భాగ్యం కల్పించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ కార్యదర్శి మల్లేష్ కి గ్రామస్తులు సల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. లింగంపల్లి, బిట్ల తండా, కొట్టాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు వీడ్కోలు సమావేశంలో పాల్గొని పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొల్ల నర్సింలు, మాణిక్య రెడ్డి, కిషన్ గౌడ్, మన్నె కిషన్ రావు, కొండాపురం రమేష్, పరంలాల్, కృష్ణారెడ్డి, శ్రీహరి, శ్రీకాంత్, పెంట్యా, ప్రభు, ఆంజనేయులు, మన్నె ప్రదిప్ రావు గ్రామస్తులు ఉన్నారు.

## సునీత రెడ్డికి ఆహ్వాన పత్రిక



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డికి పెల్లి ఆహ్వాన పత్రిక అందజేశారు. కొల్చారం గ్రామానికి చెందిన ఆశన్న గారి అంజయ్య ముదిరాజ్ కుమార్తె రమ్యశ్రీ వివాహ పత్రిక అందజేశారు. కౌడిపల్లి మండలం నాగసాన్పల్లి లోని నరసింగరావు ఫంక్షన్ హాల్ లో జరిగే పెల్లి వేడుకలకు సునీత రెడ్డి ని రావాలని గ్రామ మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్, ఇతర పెద్దలు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల పురం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ సంజీవ్, బూరుగడ్డ ఆంజనేయులు, జిల్లా నాయి బ్రాహ్మణ సభ్యులు స్వామి నాయి, మాజీ సర్పంచులు అల్మాయిపేట ఎల్లం, మనోహర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గంట వెంకటరమణారెడ్డి



మంథని( ప్రశ్న న్యూస్ ) కల్వచర్ల గ్రామ నివాసి యాట సరోజన గట్టయ్య 20 సం క్రితం ఉద్యోగ రీత్యా సౌదీ అరేబియా కీ వెళ్లడం జరిగింది. స్వగ్రామం పై ఉన్నా మమకారంతొ కల్వచర్ల పోచమ్మ దేవాలయం లో గ్రానెట్ దేవాలయం లోపల దేవాలయం చుట్టు గ్రానెట్ నిర్మాణం కొరకు 4 లక్షల పైచిలుకి వెచ్చించి నిర్మాణం చేయడం జరిగింది. డిసెంబర్ లో సౌదీ అరేబియాలో పదవీవిరమణ పొంది స్వగ్రామం వచ్చిన సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ గంట పద్మా వెంకట రమణా రెడ్డి పోచమ్మ దేవాలయం ఆవరణలో ఘన సన్మానం చేయడం జరిగింది.వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుకొవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య మాజీ వార్డ్ సభ్యులు మంథని రవీందర్ యాట భూమేష్ ముల్కల శారదా ఓదెలు వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగినటువంటి 24 గంటల ఏకాహం,, భజన కార్యక్రమం అమ్మవారికి లక్ష కాగడ మల్లెలతో అమ్మవారికి పుష్పాభిషేకం అమ్మవారి అభిషేకము సాయంత్రం భజన కార్యక్రమం అమ్మవారికి 102 గోత్రములతో అగ్నిగుండ ప్రవేశం లాలి పాటలు జోల పాటలు హెచ్చరికల పాటలతో కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందిఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం వాసవి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమంలో వచ్చిన భక్తులందరి కూడా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## తెలుగు చలనచిత్ర సుమధుర గాన గంధర్వుడు స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు 101వ.వర్ధంతి



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలోని గౌతమికలా రవలి ఆధ్వర్యంలో మంథని విద్యార్థి యువత వ్యస్థాపకులు కొండల మారుతి గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్యాహించగ జ్యోతి ప్రజ్వలన మాచీడి రవితేజ జవహర్ కుమారి దంపతులు చేసి కార్యక్రమాన్ని మొదలు చేసినారు ఈకార్యక్రమంలో అధితులు ఘంటశాల గారి గురించి మాట్లాడుతూ ఘంటశాల దేశం నలుమూల గర్వించదగ్గ గాయకుడు వారు పాడిన మధుర గీతాలు భగవద్గీత ను నేటికి మరచిపోకుండా ఉన్నాయని వారు అమరుడైన వారుపడిన మధుర గీతాలు మరచిపోకుండా ఉన్నాయని కొనియాడారు ఘంటసాల ను స్మరించుకుని ఘంటసాల గారి మధుర మైన పాటలను గాయకులు సర్వ బాబు గారు రవితేజ జవాహరకుమారి నరేందర్ ఐ లి రాజేశ్వరి లక్ష్మి రాజాం లింగయ్య శంకర్ లు మధుర మైన పాటలు అలపించి నారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ మధుకర్ సత్యప్రకాష్ బోగోజు శ్రీనివాస్ రామాద్ధ మారుతి తాటి బుచ్చయ్య గౌడ్ డిగంబర్ బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలకు రూ. 5వేల విరాళం



మంథని( ప్రశ్న న్యూస్ ) రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలకు తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు రూ.5 వేలు విరాళం అందించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలకు నిధులు కావాలనీ హెచ్.ఎం వేగోళపు సదానందం కోరారు. దీనికి గాను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విరాళం అందించారు.

## సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి. ఓదార్చిన దుద్దిల్ల శ్రీను బాబు చిన్నారులు మృతి చెందడం బాధాకరం



మంథని( ప్రశ్న న్యూస్ ) మల్హర్ రావు మండలములోని తాడిచేర్ల గ్రామములో పెంజెరువు వాగులో బొంతల రాజు గారి ఇద్దరి కుమారులు అరుణ్ కుమార్, కార్తిక్. ప్రమాదవశత్తూ వాగులో పడిపోయి మృతి చెందాగా సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్న దుద్దిల్ల శ్రీను బాబు ,ఇద్దరి చిన్నారులు వాగులో పడి మృతిచెందడం బాధాకరమని శ్రీను బాబు అన్నారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి వాగు దగ్గరికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడిన దుద్దిల్ల శ్రీను బాబు మృతదేహాలను అంబులెన్స్ లో దగ్గరుండి ఎక్కించి ,పోస్టుమార్టంకు పంపించినారు త్వరగా పూర్తి చేసి పంపించాలని డాక్టర్ని కోరినారు.

## గుంటూరు డయేరియా బాధితుల కోసం హెల్ప్‌లైన్ : ఏపీ మంత్రి రజిని




అమరావతి : గుంటూరు నగరంలో కలుషిత నీరు తాగి అనారోగ్యంపాలైన బాధితుల కోసంహెల్ప్‌లైన్ అందుబాదులోకి తీసుకొచ్చామని ఏపీ మంత్రి విడదల రజిని వెల్లడించారు. ఆదివారం గుంటూరులో ఆమె ప్రజారోగ్యంపై సమీక్ష నిర్వహించారు. కలుషిత నీరు తాగి మొత్తం 41 మంది డయేరియా లక్షణాలతో జీజీహెచ్‌లో చికిత్సకు వచ్చారని వివరించారు. వైద్యులు సకాలంలో స్పందించి వైద్య చికిత్సలు అందించారని, ఇప్పటికే 7గురు డిశ్చార్జ్ అయ్యారని వెల్లడించారు. మరో 32 మంది నమూనాలు పరీక్షలకు పంపారని పేర్కొన్నారు. ఘటనపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం కలుషిత నీరు తాడి 18 ఏళ్ల గిరిజన యువతి పద్మ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో ప్రతిపక్ష టీడీపీ, జనసేన, ఇతర వామపక్ష నాయకులు ఆందోళన నిర్వహించి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీశారు. దీంతో స్పందించిన ప్రభుత్వం ఆదివారం గుంటూరు సమీక్ష నిర్వహించి అధికారులను అప్రమత్తం చేసింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ల రీల్స్.. 38 మందిపై చర్యలు



బెంగళూరు: సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం జూనియర్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రీల్స్ రికార్డ్ చేశారు. ఇవి వైరల్ కావడంతో వారిపై చర్యలు చేపట్టారు. 38 మంది జూనియర్ డాక్టర్ల హౌస్‌మెన్‌షిప్‌ను పొడిగించారు. కర్ణాటకలోని గడగ్‌లో ఈ సంఘటన జరిగింది. గడగ్ ప్రభుత్వ వైద్య కాలేజీ క్యాంపస్‌లో వైద్య విద్యార్థులు పలు రీల్స్ చిత్రీకరించారు. కొందరు జూనియర్ డాక్టర్లు డ్యాన్స్ చేశారు. రోగుల రిపోర్టులు చూస్తున్నట్లు మరి కొందరు నటించారు. వీల్స్ ఉన్న బెడ్‌పై కొందరు జూనియర్ డాక్టర్లు పలు విధాలుగా ఫోజులిచ్చారు. కాగా, జూనియర్ డాక్టర్ల రీల్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో వారిపై విమర్శలు వెల్లువెత్తాయి. రోగులకు సేవలు అందించాల్సిన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో రీల్స్ చేయడంలో బిజీగా ఉన్నారంటూ నెటిజన్లు మండిపడ్డారు. దీంతో మెడికల్ కాలేజీ డైరెక్టర్ డా. బసవరాజ్ బొమ్మనహళ్లి దీనిపై స్పందించారు. జూనియర్ డాక్టర్లు ఆసుపత్రి ప్రాంగణంలో ఇలాంటివి చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైద్య విద్యార్థులకు మరో 10-20 రోజుల్లో ముగియాల్సిన హౌస్‌మెన్‌షిప్‌ను మరో పది రోజులకు పొడిగించినట్లు వెల్లడించారు.

## తిరుమలలో స్వామివారి సర్వదర్శనానికి 10 గంటల సమయం



తిరుమల : కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. దర్శనానికి వచ్చిన భక్తులతో 5 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 70,158 మంది భక్తులు దర్శించుకోగా 24,801 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు హుండీలో వేసిన కానుకల వల్ల టీటీడీకి రూ.3.51 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీపై బహిష్కృత నేత ఆచార్య ప్రమోద్ కృష్ణం సంచలన వ్యాఖ్యలు



పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలతో పాటు క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలపై కాంగ్రెస్ నుంచి ఆచార్య ప్రమోద్ కృష్ణం వేటుకు గురయ్యారు. పార్టీ నుంచి బహిష్కరణకు గురైన అనంతరం ఆచార్య ప్రమోద్ కృష్ణం కాంగ్రెస్‌పై ఆదివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను ఆరేండ్లకు బదులు 14 ఏండ్ల పాటు బహిష్కరించాల్సిందని, ఎందుకంటే రాముడు సైతం 14 ఏండ్లు వనవాసంలో ఉన్నారని ఆచార్య ప్రమోద్ కృష్ణం గుర్తుచేశారు. తనను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు పార్టీ నుంచి బహిష్కరించినట్టు ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ లేఖలో పేర్కొన్నారని అన్నారు. పార్టీ నుంచి తనకు విముక్తి కల్పించినందుకు ముందుగా కాంగ్రెస్ నాయకత్వానికి తాను ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. తాను ఎలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డానని ముందుగా పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నానని అన్నారు. రాముడి పేరు ప్రస్తావించడం, అయోధ్య వెళ్లడం లేదా ప్రాణ ప్రతిష్ట వేడుక ఆహ్వానాన్ని మన్నించడం లేకుంటే నరేంద్ర మోదీని కలవడం ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలా అని ఆచార్య ప్రమోద్ కృష్ణం కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పలు నిర్ణయాలతో తాను విభేదిస్తానని అన్నారు. ఆర్టికల్ 370 రద్దును కాంగ్రెస్ వ్యతిరేకించడం సరికాదన్నారు. డీఎంకే నేతలు సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చినప్పుడు కాంగ్రెస్ వారికి మద్దతుగా నిలిచిఉండాల్సింది కాదని స్పష్టం చేశారు. రాముడు, రాజ్యం గురించి తాను ఎలాంటి రాజీపడనని, ఇప్పుడు తాను స్వేచ్ఛా జీవినని ఆచార్య ప్రమోద్ కృష్ణం పేర్కొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి.. 20 మంది మహిళలపై సామూహిక లైంగిక దాడి



జైపూర్: అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించిన నేతలు, అధికారులు 20 మంది మహిళలపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. (20 %ఊశీఎవఅ స్త్రుఅస్త్ర తీఝజూవస%) బాధిత మహిళల ఫిర్యాదు మేరకు మున్సిపల్ కౌన్సిల్ చైర్‌పర్సన్, మాజీ మున్సిపల్ కమిషనర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. రాజస్థాన్‌లోని సిరోహిలో ఈ సంఘటన జరిగింది. పాలీ జిల్లాకు చెందిన ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి తనతోసహా సుమారు 20 మంది మహిళలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపించింది. కాగా, కొన్ని నెలల కిందట కొందరు మహిళలతో కలిసి తాను సిరోహికి వెళ్లినట్లు పోలీసులకు ఆమె తెలిపింది. మున్సిపల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ మహేంద్ర మేవాడా, మాజీ మున్సిపల్ కమిషనర్ మహేంద్ర చౌదరిని తాము కలిసినట్లు చెప్పింది. వారు తమకు వసతి, భోజనం ఏర్పాటు చేశారని తెలిపింది. తమకు ఇచ్చిన భోజనంలో మత్తు మందు కలిపారని, అది తిన్న తర్వాత మత్తుతో ఉన్న తమపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపించింది. దానిని వీడియో తీసి తమను బెదిరించారని, పలుమార్లు లొంగదీసుకోవడంతోపాటు, డబ్బులు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో ఆ మహిళ పేర్కొంది. మరోవైపు ఆ మహిళలు గతంలో తప్పుడు ఫిర్యాదు చేశారని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) పరాస్ చౌదరి తెలిపారు. అయితే ప్రస్తుతం ఎనిమిది మంది మహిళల పిటిషన్‌పై కేసు నమోదు చేయాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ మహేంద్ర మేవాడా, మాజీ మున్సిపల్ కమిషనర్ మహేంద్ర చౌదరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## విషాదం : అమ్మాపురం చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు పిల్లలు మృతి



మహబూబాబాద్ : మహబూబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఈత కు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. ఈ విషాదకర సంఘటన తొర్రూరు మండలం అమ్మాపురం లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికలు ఊర చెరువులో మునిగి 10, 12 ఏండ్ల వయసు ఉన్న ఇద్దరు బాలురు మృతి చెందారు. అప్పటి వరకు తమ కండ్ల ముందే తిరిగిన పిల్లలు.. విగతజీవులుగా మిగలడంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మంత్రులు, ప్రభుత్వ అధికారులకు విద్యుత్ రాయితీ ఇవ్వబోం: అస్సాం సీఎం



గౌహతి: మంత్రులు, ప్రభుత్వ అధికారులకు విద్యుత్ రాయితీ ఇవ్వబోమని అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఇకపై మంత్రులు, ప్రభుత్వ అధికారుల క్వాటర్స్‌కు ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. తద్వారా వారి జీతాల నుంచి సంబంధిత విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తామని వెల్లడించారు. ఈ విషయాన్ని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అస్సాంలో ఇకపై ఏ మంత్రి, అధికారి లేదా ప్రభుత్వ ఉద్యోగికి విద్యుత్ రాయితీ ఇవ్వబోమని పేర్కొన్నారు. కాగా, మినిస్టర్స్ క్వాటర్స్, కాలనీలు, నివాసాలతో పాటు ప్రభుత్వ క్వార్టర్లలో ప్రీపెయిడ్ మీటర్లు బిగించాలని విద్యుత్ శాఖను ఆదేశించినట్లు సీఎం హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రులు, సీనియర్ అధికారుల జీతాల నుంచి నెలవారీ విద్యుత్ బిల్లు ఛార్జీలను నామమాత్రంగా మినహాయిస్తామని వెల్లడించారు. ఇటీవల విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు.

## బిహార్ అసెంబ్లీలో రేపు బలపరీక్ష

### : ఎన్డీయే, మహాకూటమి మధ్య మాటల తూటాలు



బిహార్‌లో నితీష్ కుమార్ సారధ్యంలో ఇటీవల కొలువుతీరిన ఎన్డీయే ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కోనుండటంతో ఉత్కంఠ నెలకొంది. బలపరీక్షకు ముందు పాలక ఎన్డీయే, మహాకూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. పాలక, విపక్ష శిబిరాలు క్యాంపు రాజకీయాలను హోరెత్తిస్తున్నాయి. మంత్రి శ్రవణ్ కుమార్ నివాసంలో జేడీయూ ఎమ్మెల్యేలకు ఏర్పాటు చేసిన విందుకు పలువురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం హాట్ టాపిక్‌గా మారింది. సీఎం నితీష్ కుమార్ సైతం అక్కడ ఎక్కువ సమయం గడపలేదు. ఇక తేజస్వి యాదవ్ అధికార నివాసంలో ఆర్జేడీ ఎమ్మెల్యేలుండగా సీపీఐఎంఎల్ ఎమ్మెల్యేలు సైతం ఆపై అక్కడకు చేరుకున్నారు. ఎమ్మెల్యేల సహాయ సిబ్బంది వారి నేతలకు దుస్తులు, ఇతర అత్యవసరాలను లోపలికి పంపడం కనిపించింది. ఇక ఆర్జేడీ ఎమ్మెల్యేలు మరో 48 గంటలు అక్కడే ఉంటారని లోపల వారంతా అంత్యాక్షరి ఆడుతున్నారని ఎంపీ మనోజ్ ఝా తెలిపారు. ఇక ఆర్జేడీ అసెంబ్లీ బలపరీక్షలో ఓటమి భయంతోనే ఎమ్మెల్యేలను నిర్బంధించిదని సొంత ఎమ్మెల్యేలను తేజస్వి నివాసంలో నిర్బంధించారని బీజేపీ దుయ్యబట్టింది. బిహార్‌లో విపక్ష కూటమి బలంగా ఉందని, తమ ఎమ్మెల్యేలు శిబిరంలో ఉల్లాసంగా ఉన్నారని కాషాయ పార్టీ విమర్శలను తిప్పికొడుతూ ఆర్జేడీ పేర్కొంది. ఇక అసెంబ్లీలో తమ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించకుండా చూసేందుకు స్వయంగా పార్టీ ఎమ్మెల్యేలనే ఆర్జేడీ కిడ్నాప్ చేసిందని బీజేపీ ఆరోపించింది.

## రాష్ట్రంలో భారీగా ఎంపీడీవోల బదిలీ.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం..

తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతున్నది. నిన్న డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లను బదిలీ చేసిన ప్రభుత్వం తాజాగా ఎంపీడీవోలను బదిలీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సొంత జిల్లాల్లో పని చేస్తున్న వారితో పాటు మూడేళ్లకుపైగా ఒకేచోట పని చేస్తున్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని గతేడాది డిసెంబర్‌లో ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం 395 మంది మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారులను బదిలీ చేసింది. ఇదిలా ఉండగా.. శనివారం ప్రభుత్వం 32 మంది డిప్యూటీ కలెక్టర్లతో పాటు 132 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-1లో 84 మంది తహసీల్దార్లు, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

## అదుపుతప్పి జనాల్లోకి దూసుకెళ్లిన పాల ట్యాంకర్.. ముగ్గురు దుర్మరణం, 16 మందికి గాయాలు



పాల ట్యాంకర్ అదుపుతప్పి జనాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మరో 16 మంది గాయపడ్డారు. సిక్కిం రాష్ట్రం గ్యాంగ్‌టక్ జిల్లాలోని రాణిపూల్ మేళా మైదానంలో శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. సిక్కింగ్ రాజధాని గ్యాంగ్‌టక్‌కు 11 కిలోమీటర్ల దూరంలోని రాణిపూల్ మేళా గ్రౌండ్‌లో శనివారం రాత్రి టొంబోలా ఆడేందుకు జనం భారీగా వచ్చారు. అటుగా వచ్చిన ఓ పాల ట్యాంకర్ అదుపుతప్పి మైదానంలోని జనంపైకి దూసుకెళ్లింది. ప్రమాదంలో మొత్తం 19 మంది గాయపడ్డారు. స్థానికులు హుటాహుటిన వారిని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. చికిత్స పొందుతూ మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. దాంతో మొత్తం ముగ్గురు మరణించినట్లయ్యింది. అయితే గాయపడిన వారిలో మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కాగా, ప్రమాదంపై సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ స్పందించారు. ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబసభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



యాదాద్రి భువనగిరి : యాదగిరిగుట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాని కి భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆలయ పరిసరాలు ఎటుచూసినా భక్తులే దర్శనమిచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. ఆలయంలో అభిషేక పూజలు, నిత్య కల్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి ఉచిత దర్శనానికి 2 గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పడుతున్నది.

## రంజీ ట్రోఫీని రద్దు చేయాలి

### బెంగాల్ క్రీడా మంత్రి షాకింగ్ కామెంట్స్



దేశవాళీ క్రికెట్‌లో అత్యంత పురాతనమైన, ఎంతో ప్రాముఖ్యత కలిగిన రంజీ ట్రోఫీని రద్దు చేయాలంటున్నాడు పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి మనోజ్ తివారి. ప్రస్తుతం బెంగాల్ రంజీ జట్టు సారథిగా ఉన్న తివారి.. కేరళతో రంజీ మ్యాచ్ ఆడుతున్న క్రమంలో ట్విటర్ (ఎక్స్) వేదికగా ఆసక్తికర కామెంట్స్ చేశాడు. వచ్చే సీజన్ నుంచి రంజీ సీజన్‌ను తొలగించాలని, ఈ టోర్నీలో అనేక తప్పులు జరుగుతున్నాయని అతడు పేర్కొన్నాడు. ఘన చరిత్ర కలిగిన రంజీ ట్రోఫీలో లోపాలున్నాయని, ఈ టోర్నీ ప్రాముఖ్యతను క్రమంగా కోల్పోతున్నదని అతడు ఆవేదన వ్యక్తం చేశాడు. కేరళతో రంజీ మ్యాచ్ జరుగుతుండగానే నిన్న సాయంత్రం ట్విటర్‌లో తివారి స్పందిస్తూ%ళా% ' వచ్చే క్యాలెండర్ ఈయర్ నుంచి రంజీ ట్రోఫీని రద్దు చేయాలి. ఈ టోర్నమెంట్‌లో అనేక లోపాలున్నాయి. అత్యంత ఘనచరిత్ర కలిగిన రంజీ ట్రోఫీలో కాపాడుకోవడానికి చాలా విషయాలపై దృష్టి సారించాల్సి ఉంది. రంజీ ట్రోఫీ తన ప్రాముఖ్యతను క్రమంగా కోల్పోతుంది. ఇది చూస్తే చాలా ఫ్రస్టేటింగ్‌గా ఉంది..' అని ట్వీట్‌లో పేర్కొన్నాడు. అయితే తివారి ఎందుకిలా కామెంట్స్ చేయాల్సి వచ్చిందనేది మాత్రం స్పష్టత లేదు. ఇదే విషయమై తివారి తన ఫేస్‌బుక్ లైవ్‌లో కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'బెంగాల్.. కేరళతో మ్యాచ్‌ను ఔట్‌డోర్‌లో ఆడుతోంది. ఈ స్టేడియంలో ఇరు జట్ల డ్రెస్సింగ్ రూమ్‌లు పక్కపక్కనే ఉన్నాయి. దీంతో రెండు జట్లూ తమ వ్యూహాలను చర్చించుకోవడానికి కూడా వీలులేకుండా ఉంది. ప్రత్యర్థి టీమ్ వాళ్లు ఏం మాట్లాడుకుంటున్నారో అవతలి పక్కన ఉన్న డ్రెస్సింగ్ రూమ్‌లో వినపడుతోంది. అసలిక్కడ గోప్యతే లేదు..' అని వాపోయాడు.

## ఇంట్లో పేలిన సిలిండర్, ఫ్రిజ్.. ఎగిసిపడ్డ అగ్నికీలలు



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెంట్ మండలం అనాజ్‌పూర్‌లోని ఓ ఇంట్లో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. అనాజ్‌పూర్‌లోని ఓ భవనంలో గ్యాస్ సిలిండర్ పేలింది. ఆ తర్వాత మంటలు చెలరేగాయి. అయితే, ఇంట్లో ఉన్న ఫ్రిజ్ సైతం పేలిపోయింది. దీంతో ఒక్కసారిగా భవనంలో మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలో వృద్ధురాలు ఉన్నది. ఆ వృద్ధురాలు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడింది. అయితే, ప్రమాదానికి సంబంధించి కారణాలు తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్లనే అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

## కొమురవెల్లి మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం



హైదరాబాద్ : భక్తుల కొంగు బంగారం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నాలుగో ఆదివారం సందర్భంగా దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, వేకువ జాము నుంచే కోనేరులో



స్నానాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడిబియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టువద్ద ముడుపులు చెల్లించుకున్నారు. ఒగ్గు కళాకారుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం హోరెత్తింది.

# ఎమ్మెల్యేల చేరికలపై రేవంత్ దృష్టి.?

కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలిచింది. అదే విషయాన్ని చెబుతున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను చేర్చుకోవడం వల్ల బీఆర్ఎస్ బలహీనపడదన్న అభిప్రాయాన్ని పరోక్షంగా వ్యక్తం చేశారు. అందుకే తాను ఆ పార్టీ ఎమ్మెల్యేల జోలికి వెళ్లబోనన్నారు. అలాగని తన ప్రభుత్వాన్ని అస్థిర పరిచే ప్రయత్నాలను చూస్తూ ఉరుకుంటారా అంటే అక్కడ కూడా రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తమ జోలికి వస్తే కల్ట్ చూపిస్తామని కూడా హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాధినేతగా ఉన్నారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడం ఆయన ముఖ్య విధి. దానికి తగ్గ ఏర్పాట్లు ఆయన చేసుకునే ఉంటారు. ఎందుకంటే రేవంత్ రెడ్డి ఇన్‌స్టంట్‌గా సీఎం పదవిలోకి రాలేదు. కింది నుంచే వచ్చారు. పైగా ఆయన గత పదేళ్లుగా ఏ రాజకీయ నాయకుడు ఎదుర్కోనంత రాజకీయ కుట్రలను కూడా ఎదుర్కొన్నారు. ఇలాంటి సమయంలో ఆయన ఏమరుపాటుగా ఉండకపోవచ్చు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు
### బీఆర్ఎస్ చేసినట్లు తెలిస్తే రేవంత్ ఆగకపోవచ్చు

రేవంత్ ఇప్పటికైతే ఎమ్మెల్యేలను ఆకర్షించాలని అనుకోవడం లేదని కానీ తమకు అలాంటి పరిస్థితి కలిపిస్తే మాత్రం ఏం జరుగుతుందో ఆయన శాంపిల్ చూపిస్తున్నారు. మర్యాదపూర్వక భేటీల ద్వారా బీఆర్ఎస్‌కు సంకేతాలు పంపుతున్నారు. ఎమ్మెల్యేల్ని ఎలా లొంగ తీసుకోవచ్చో కేసీఆర్ గతంలోనే చూపించారు. తాడి దన్నేవాడుంటే.. వాడి తలదన్నేవాడుంటాడని సామెత. అది ఎక్కడైనా వర్తిస్తుంది. రాజకీయాల్లోనూ అంతే. కేసీఆర్ ఓ బెంచ్ మార్క్ సృష్టించి ఉండవచ్చు కానీ అంతకు మించి రాజకీయాలు చేసేవాళ్లు రారానుకోకూడదు. రేవంత్ రెడ్డి అలాంటి రాజకీయం చేస్తున్నాడని అనుకోవచ్చు. తన ప్రభుత్వంపై కుట్ర జరుగుతోందని తెలిసిన మరుక్షణం ఆయన పంజా విసిరే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలే కాదు జిల్లాల్లోనూ బీఆర్ఎస్ తరపున గెలిచిన వారికి సంబంధించిన ఆయువు పట్టును రేవంత్ రెడ్డి వర్గం రెడీ చేసుకుంది. బయటకు జరుగుతున్న విచారణలు కొన్ని అయితే అంతర్గతంగా జరుగుతున్నవి ఎన్నో. చాలా మంది ఎమ్మెల్యేలకు వారు పదవుల్లో ఉన్నప్పుడు పాల్పడిన అవకతవకలు.. ఆస్తులకు సంబంధించిన నోటీసులు వెళ్లినట్లుగా చెబుతున్నారు. అందుకే చాలా మంది తాము సీఎంతో భేటీ అవుతామని అందులో తప్పేముందని దబాయిస్తున్నారు. మల్లారెడ్డి, ఆయన అల్లుడు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే వీళ్లు బయటపడ్డారు కానీ లెక్కలేస్తే రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే.. కాంగ్రెస్ లో చేరిపోతారు. కానీ రేవంత్ రెడ్డి సమయం కోసం ఎదురు చూస్తున్నారు. తన ప్రభుత్వాన్ని బలహీన పరచాలని కేటీఆర్ కేసీఆర్ ప్రయత్నిస్తున్నట్లుగా తెలిసిన మరుక్షణం ఆయన పంజా విసిరే అవకాశం ఉంది.

### పార్లమెంట్ ఎన్నికల తర్వాతే కీలక పరిణామాలు

తెలంగాణ ఉన్నంత వరకూ బీఆర్ఎస్‌కు తిరుగు ఉండదని ఆ పార్టీ నేతలనుకున్నారు. కేసీఆర్ ఉన్నంత వరకూ ఆయనే సీఎం అని ధీమాగా ఉన్నారు. కానీ ప్రజాస్వామ్యంలో ఉండే బ్యూటీ అదే. ఎవరికీ పదవులు శాశ్వతం కాదు. కానీ తమ పదవుల్ని శాశ్వతం చేసుకునేందుకు అధికారంలో ఉన్నప్పుడు చేసిన ప్రయత్నాలే వారికి తర్వాత పెను గండంగా మారుతాయి. ఇప్పుడు బీఆర్ఎస్ కూ అదే పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినందునే సగానికైపైగా మున్సిపాల్టీల్లో అధికారం చేతులు మారుతోంది. అంటే క్యాడర్ అంతా వెళ్లిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితాలు తేడా వస్తే పరిస్థితి అంచనా వేయడం కష్టం. బీఆర్ఎస్ బలహీనపడిందని తెలిసిన తర్వాత ఆ పార్టీ ఉనికి దెబ్బతీయడానికి బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తాయి. అందుకే పార్లమెంట్ ఎన్నికలు బీఆర్ఎస్‌కు అత్యంత కీలకంగా మారాయి.

# కేసీఆర్.. ఏ ముఖం పెట్టుకుని వస్తారు.?

అన్యాయం చేశారన్నారు. కేఆర్ఎంబీ గురించి మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్, హరీశ్ రావుకు లేదన్నారు. కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని నల్గొండ వస్తారు? ముక్కు నేలకు రాసి నల్గొండలో అడుగుపెట్టాలి అంటూ మండిపడ్డారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. మరోవైపు, కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేందుకు కేసీఆర్ సంతకం చేశారని ఇప్పుడు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తెలంగాణకు ఇంతకంటే ద్రోహం మరొకటి ఉంటుందా? అని ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రెచ్చగొట్టేందుకు కేసీఆర్ నల్గొండలో సభ పెడుతున్నారన్నారు. కేసీఆర్ నల్గొండ సభను పార్టీలకు అతీతంగా ప్రజలంతా బహిష్కరించాలని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రాజెక్టులు పూర్తి చేయకుండా పది సంవత్సరాల తర్వాత ఏ ముఖం పెట్టుకుని నల్గొండకు వస్తున్నాడో చెప్పాలన్నారు.

# బాల్క సుమన్‌కు నోటీసులు

రేవంత్ రెడ్డిపై రెచ్చిపోయారు. ఘాటు విమర్శలు చేశారు. అనేక ఆరోపణలను సంధించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంబోధిస్తూ ఎదురుదాడికి దిగారు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద పాలేరుగా అభివర్ణించారు. మంచిర్యాల నియోజకవర్గం సమీక్ష సమావేశంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కేసీఆర్‌పై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి అంశాన్ని బాల్క సుమన్ ప్రస్తావించారు. ఎన్నో ఏళ్ల పాటు పోరాడి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి రండగా చెప్పడాన్ని తప్పుపట్టారు. రేవంత్ రెడ్డిని చెప్పు తీసుకుని కొడతానంటూ బాల్క సుమన్ హెచ్చరించారు. అసభ్య పదజాలంలో విరుచుకుపడ్డారు. తమకు సంస్కారం అడ్డుగా వస్తోందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డీ ఖబడ్దార్ అంటూ సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం లేకపోయినా సరే కేసీఆర్ జోలికి వస్తే తొక్కి పడేస్తాం అంటూ హెచ్చరించారు. రేవంత్ రెడ్డిపై ఘాటు పదజాలంతో విమర్శలు గుప్పించిన బాల్క సుమన్‌పై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి.

రేవంత్ రెడ్డిని దూషించారంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా బాల్క సుమన్‌పై ఐపీసీలోని 294-బీ, 504, 506 కింద కేసులు పెట్టారు.ఇదే కేసులో తాజాగా ఆయనకు మంచిర్యాల జిల్లా పోలీసులు నోటీసులు ఇచ్చారు. మంచిర్యాలలో ఆయనను కలిసి నోటీసులను అందజేశారు. విచారణకు హాజరు కావాలంటూ ఆదేశించారు. ఈ విషయాన్ని బాల్క సుమన్ వెల్లడించారు. తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు. ప్రభుత్వం అక్రమంగా తన మీద కేసులను నమోదు చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎన్నో కేసులను ఎదుర్కొన్నామని, మరోసారి ఉద్యమ బాట పట్టబోతోన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దాకా పోరాటం చేస్తామని చెప్పారు

# జగన్ ఓ నియంత, త్వరలోనే గద్దె దింపుతా

మాట్లాడుతూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్న తెలంగాణలో నియంత కేసీఆర్‌ను గద్దె దింపానని, త్వరలో ఏపీలో నియంతను గద్దె దింపడమే తన లక్ష్యమన్నారు. వైఎస్సార్ ఆశయాలు అని అన్న ఎన్నో చెప్పారు, ఒక్క ఛాన్స్ అని అడిగారు.. కానీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయితే ఒక్కసారి కూడా ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేయలేదని విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి, సీఎం జగన్ కు నక్కకు, నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉందన్నారు. వైఎస్సార్ హయాంలో రైతులకు సంక్షేమం, వారికి ఇన్‌పుట్ సబ్సిడీ, విత్తనాల మీద, డ్రిప్ మీద సబ్సిడీ ఇచ్చి వ్యవసాయం పండుగ చేశారు.

నేడు వ్యవసాయం దండగ అనేది జగన్ పాలన అని, రాష్ట్రంలో అప్పులు లేని రైతు ఒక్కరు కూడా లేరని వైసీపీ పాలనను నిలదీశారు. రూ.300 కోట్లతో రైతులకు స్థిరీకరణ నిధితో మద్దతు వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. రూ.4000 కోట్లతో రైతులకు నష్టపరిహార నిధి అని చెప్పి, ఒక్క ఏడాది కూడా ఇంప్లిమెంట్ చేయకుండా మోసం చేశారని జగన్ ను విమర్శించారు. డబ్బు లేని కారణంగా చదువు ఆగిపోకూడదని, మెడిసిన్, ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ ఏది చదివినా ఉచితంగా చదించారని, కానీ జగన్ పాలనలో ఫీజు రీయింబర్స్ మెంట్ రావడం లేదని ఆరోపించారు.చంద్రబాబు ఏడు వేలతో డీఎస్సీ పోస్టులు వేస్తే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని వైసీపీ హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందంటూ మండిపడ్డారు. 30 వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని, దాదాపు అయిదేళ్లు కావొస్తుంటే ఇప్పుడు మొక్కుబడిగా 6 వేల పోస్టులతో దగా డీఎస్సీ వేసిన సీఎం జగన్ అని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాడా అని నిలదీశారు. జలయగ్నం అంటే వైఎస్సార్‌కు ప్రాణం, 54 ప్రాజెక్టులను ఆయన చేపట్టి, 12 పూర్తి చేశారు. మిగిలిన ప్రాజెక్టును ఏ పాలకుడూ పూర్తి చేయలేదని ఆరోపించారు. జగన్ సైతం ఆ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని, తట్టెడు మట్టి కూడా తీసి పోయలేదని నవరత్నాలలో ఇది ఒక రత్నం కాదా వైఎస్సార్ ఆశయాలను నెరవేర్చడం అంటే ఇదేనా అని జగన్ ను షర్మిల ప్రశ్నించారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చలేదని, మద్యపాన నిషేధం చేర్చి అధికారంలోకి మరిచిపోయారని చెప్పారు. మేనిఫెస్టో మీకు బైబిల్, ఖురాన్, భగవద్గీత అని ఎన్నో మాటలు చెప్పిన జగన్.. నేటి తన సర్కారుతోనే మద్యం అమ్ముతోందని చెప్పారు. క్యాష్ తీసుకుని మద్యం విక్రయించడం ప్రపంచంలో ఎక్కడా లేదని, రాష్ట్ర, కేంద్ర పన్నులు ఏదీ కట్టడం లేదన్నారు. బూమ్ బూమ్ బీర్లు, స్పెషల్ స్టేటస్ అని మద్యం అమ్ముతున్నారని జగన్ సర్కార్ పై సెటైర్లు వేశారు. నగరి బహిరంగసభలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తమిళ్ లో మాట్లాడారు. నాన్ యారు తెరియుమా అంటూ ప్రజలను పరిచయం చేసుకున్నారు.

# ఢిల్లీలో ఉద్రిక్తత తీవ్రం

కొనసాగించారు. ఏడాది కాలం పాటు వారంతా ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలను కొనసాగించారు. ఇప్పుడు మరోసారి రోడ్డెక్కడానికి సిద్ధపడ్డారు. ఈ నెల 13వ తేదీన ఛలో ఢిల్లీ ఆందోళనకు పిలుపునిచ్చారు. కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ, సంయుక్త్ కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా.. వంటి 200లకు పైగా రైతు సంఘాలు ఈ నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి. ఛలో ఢిల్లీ ఆందోళనలో మూడు లక్షల మంది వరకు రైతులు పాల్గొనే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమౌతున్నాయి. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్.. వంటి రాష్ట్రాల నుంచి 500లకు పైగా ట్రాక్టర్లతో ఢిల్లీకి తరలి వెళ్లనున్నారు రైతులు. దీనికోసం పెద్ద ఎత్తున సన్నాహాలు చేపట్టారు. వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధరను కల్పించడంతో పాటు గతంలో తాము ప్రతిపాదించిన తమ డిమాండ్లను పరిష్కరించాలని పట్టుబట్టుతున్నారు. ఈ ప్రదర్శన నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు అప్రమత్తం అయ్యారు. కట్టుదిట్టమైన భద్రత చర్యలను తీసుకున్నారు. హర్యానా, పంజాబ్ నుంచి ఢిల్లీలో ప్రవేశించే మార్గాలను మూసివేశారు. ఢిల్లీ-ఘాజీపూర్, టిక్రీ, సింఘూ సరిహద్దులు మూతపడ్డాయి. సరిహద్దుల్లో పెద్ద ఎత్తున అదనపు పోలీసు బలగాలను మోహరింపజేశారు. ఈ మార్గం గుండా రాకపోకలను సాగించే వాహనాలను తనఖీ చేస్తోన్నారు పోలీసులు.ఈ ఆందోళనను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీలో 144 సెక్షన్‌ను విధించారు. ఈ మేరకు నార్త్ ఈస్ట్ ఢిల్లీ పోలీస్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ జాయ్ టిర్కే ఉత్తర్వులు జారీ చేశారు. నెల రోజుల పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ ప్రోసీజన్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉద్యోగ సంఘాలకు ఏపీ ప్రభుత్వ ఆహ్వానం

సిద్ధమయ్యాయి.

### ప్రభుత్వం చర్చలు

దీంతో, ఇప్పుడు ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించటం ద్వారా వీటి పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకొనే అవకాశం కనిపిస్తోంది. పెండింగ్ బకాయిల పైన గతంలోనే ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పుడు ఎంత మేర వెంటనే చెల్లిస్తారనే అంశం పైన క్లారిటీ వస్తుందని ఉద్యోగ సంఘాలు ఆసక్తిగా చూస్తున్నాయి. దీంతో పాటుగా పీఆర్సీ ప్రకటించినా ఇప్పటి వరకు అధ్యయనం ప్రారంభం కాలేదని ఉద్యోగ నేతలు చెబుతున్నారు. పీఆర్సీ నివేదిక, అమలుకు సమయం పట్టనుంది. దీంతో, ఉద్యోగులకు ప్రభుత్వం మధ్యంతర భృతి ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. పెండింగ్ డీఏలు, బకాయిలు, మధ్యంతర భృతిపైన ఈ చర్చల్లో ప్రభుత్వం వెల్లడించే నిర్ణయం పైన ఉద్యోగులు ఆసక్తిగా చూస్తున్నారు.

# ఆ అంశంపై అధికార పక్షం రె'ఢీ'

శాఖపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశం దాదాపు 2 గంటల పాటు సాగింది. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో కృష్ణా జలాల ఒప్పందాలు, ఏపీ, తెలంగాణ మధ్య నీటి వాటా ఎంత ఉండాలి? తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. అసెంబ్లీలో సోమవారం తమ ప్రశ్నలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సెంటిమెంట్ రగిల్చి ఓట్లు దండుకోవాలని చూశారని ఆరోపించారు.సీఎం జగన్‌తో కుమ్మక్కై తెలంగాణ నీటిని ఏపీకి దారాదత్తం చేశారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కృష్ణా జలాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడతామన్నారు. జగన్, కేసీఆర్‌లు మాట్లాడుకున్న తర్వాతే.. నాగార్జున సాగర్‌పైకి ఏపీ పోలీసులు వచ్చారని విమర్శించారు. కేసీఆర్ చర్యల వల్ల దక్షిణ తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, సోమవారం శాసనసభ సమావేశంలో నీటిపారుదల శాఖపై శ్వేతపత్రం విడుదల చేయడానికి ప్రభుత్వం సన్నద్ధమైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖలో జరిగిన లోపాలు, చేసిన పనులు లక్ష్యంగా ఈ ప్రజెంటేషన్ జరిగింది. ఈ చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి దిశా నిర్ధేశం చేశారు. కృష్ణా ప్రాజెక్టులు బోర్డుకు అప్పగించే విషయంలో నెలకొన్న వివాదంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఈ క్రమంలో, నేటి అసెంబ్లీ సమావేశాలు మరింత వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేత కేసీఆర్ సమావేశాలకు హాజరైతే సమావేశాలు ఆసక్తికరంగా సాగే అవకాశం ఉంది.

# కారు దిగి.. కాంగ్రెస్ వైపుకు బొంతు.?

సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ తరఫున ఉప్పల్ నియోజకవర్గ టికెట్ ఆశించి భంగపడ్డారు. అనూహ్యంగా ఆ టికెట్ ను బండారు లక్ష్మారెడ్డికి కేటాయించడంతో అసంతృప్తితో ఉన్నారు. ప్రస్తుతం మరోసారి బీఆర్ఎస్ నుంచి పార్లమెంట్ టికెట్ ఆశిస్తుండగా దానిపై కూడా ఎలాంటి స్పష్టత లేకపోవడంతో పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.కాగా, ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తున్న బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేల సంఖ్య పెరుగుతుండటంతో రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఆయన భార్య వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి కలిశారు. అయితే, తాము మర్యాద పూర్వకంగానే సీఎంను కలిశామని వారు చెప్పారు. అంతకుముందు నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా సీఎంను కలవడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలకు పలు కీలక సూచనలు చేసిన విషయం తెలిసిందే.

సీఎం, మంత్రులను కలిసే ముందు పార్టీకి సమాచారం ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులకు సూచించారు. లేదంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు పార్టీ అధిష్టానంకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కలుస్తుండటం గమనార్హం. అయితే, కొందరు బీఆర్ఎస్ నేతలు మాత్రం తమ ప్రాంత సమస్యలపై కలుస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు చేరతారంటూ ప్రచారం జరుగుతున్న క్రమంలో సీఎం, మంత్రులతో బీఆర్ఎస్ నేతల భేటీలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఇటీవల మాట్లాడుతూ.. 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.పార్లమెంటు ఎన్నికల్లోపే వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు, గత కొద్ది రోజుల క్రితమే పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు, బీఆర్ఎస్ నేత వెంకటేశ్ నేత ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

# 17 నియోజకవర్గాల్లో బీజేపీ బస్సు యాత్రలు

సంబంధించిన పోస్టర్‌ను పార్టీ నేతలతో కలిసి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 20 నుంచి మార్చి 4 వరకు ఈ బస్సు యాత్రలు కొనసాగుతాయన్నారు. ఆదిలాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్ నియోజకవర్గాల్లో కొమురంభీం.. కరీంనగర్, మెదక్, జహీరాబాద్, చేవెళ్లలో శాతవాహన.. ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్‌లో కాకతీయ.. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండలో కృష్ణమ్మ భువనగిరి, మాల్కాజిగిరి, హైదరాబాద్, సికింద్రాబాద్‌లో భాగ్యనగర పేరిట యాత్రలు చేస్తామని వివరించారు

.పదేళ్లలో ప్రధాని మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రతిపక్షాల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో 17 సీట్లు ఖచ్చితంగా గెలుస్తామన్నారు. హైదరాబాద్‌లో ఎంఐఎంను మట్టికరిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండల, నియోజకవర్గాల వారీగా రోడ్‌షోలు ఉంటాయన్నారు. అన్ని యాత్రలు భాగ్యనగరంలో కలిసే విధంగా ప్రణాళిక చేశామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీకి మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు సుస్థిరత, అస్థిరతకు మధ్య జరగనున్నాయన్నారు. జాతీయ స్థాయిలో ఇప్పటి వరకూ ఒక్క ఎంపీ సీటూ ప్రకటించలేదన్నారు. ఇక, కృష్ణా జలాలపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు కూర్చుని మాట్లాడుకుంటే సరిపోతుందన్నారు. మేడిగడ్డ సందర్శనపై స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే తాము బ్యారేజీని సందర్శించామని కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు మళ్లీ వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.

# టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే ఏటా డీఎస్సీ

శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్) వచ్చే శాసనసభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ ప్రచారంలో ముందుకెళ్తోంది. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు రా.. కదలిరా సభలతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు నారా లోకేష్ కూడా రంగంలోకి దిగారు. ఇటీవలే యువగళం పాదయాత్ర పూర్తి చేసిన నారా లోకే,. యువగళం పాదయాత్రలో కవర్ చేయని ప్రాంతాల్లో శంఖారావం పేరుతో యాత్ర చేపట్టనున్నారు. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో శంఖారావం యాత్రను లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంపై ఓ రేంజులో విరుచుకుపడ్డారు నారా లోకేష్. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు."ఉత్తరాంధ్ర నాకు అమ్మ లాంటింది. అమ్మ ప్రేమకు కండీషన్స్ ఉండవు. ఉత్తరాంధ్ర ప్రజల ప్రేమకు కూడా నిబంధనలు ఉండవు. ఉత్తరాంధ్ర అంటేనే తెలుగుదేశం పార్టీ కంచుకోట, పౌరుషాలకు, పోరాటాలకు పురిటిగడ్డ శ్రీకాకుళం జిల్లా. అలాంటి ఉత్తరాంధ్రను జగన్ గంజాయి కేంద్రంగా మార్చారు. జగన్ సిద్ధం సభ చూస్తుంటే నవ్వు వస్తోంది. జగన్ ప్రతిదానికి సిద్ధం, సిద్ధం అంటున్నాడు, దేనికి జగన్ సిద్ధం? జైలుకు వెళ్లడానికి జగన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు. జైలుకు పంపడానికి మీరు సిద్ధమా?" అంటూ లోకేష్ ఆవేశంగా ప్రసంగించారు. ప్రతి సభలో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ మాట్లాడే జగన్ ఇన్నేళ్ల పాలనలో వారికోసం ఏం చేశారని ప్రశ్నించారు. మోసానికి, వంచనకు, దగాకు ప్యాంటూ షర్ట్ వేస్తే అది జగన్ అని విమర్శించిన లోకేష్. 23 వేల డీఎస్సీ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. ఉపాధ్యాయ ఖాళీలను తగ్గించారని మండిపడ్డారు. టీడీపీ పాలనలో మొత్తం లక్షా 70 వేల పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్న లోకేష్ టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఏటా డీఎస్సీ ప్రకటించి ఖాళీలు భర్తీచేస్తామని ప్రకటించారు.

# గ్యాస్ వినియోగదారులకు రక్షణ లేదు

### - గ్యాస్ ఏజెన్సీ వారు కనీసం అవగాహన కూడా కల్పించడం లేదు

ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ మైలారం గ్రామంలో సిలిండర్ పేలి భార్యాభర్తలకు గాయాలయ్యాయి. మైలారం గ్రామంలో నడుకుడా గంగారం ఇంట్లో అదివారం తెల్లవారుజామున 5 గంటలకు చాయ్ చేసుకుందామని సిలిండర్ వెలిగించగా అప్పటికే ఆ రూమ్ లో నిండి ఉన్న గ్యాస్ ఒక్కసారి పేలడంతో మంటలు అంటుకొని భార్య భర్తలు అక్కడికక్కడే పడి ఉన్నారు. ఆ శబ్దానికి చుట్టుపక్కల వారందరూ మేల్కొని చూడగా ఆ ఎక్కడెక్కడో పడిపోయయి బియ్యము పప్పులు వంటల సామాన్లు చిల్లంజిత్తు గా పడి ఉన్నయి చుట్టుపక్కల ఉన్న వారు చూసి వెంటనే నిజాంబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించారు. గ్యాస్ వినియోగదారులకు రక్షణ లేకుండా పోయింది సిలిండర్ సప్లై చేయడం మాత్రమే తెలిసిన ఏజెన్సీలు ఇంతవరకు ఏ ఒక్కరికి అవగాహన కల్పించకుండా గ్యాస్ ను ఇష్టం వచ్చిన రీతిలో 100 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించగా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి మా పద్ధతి ప్రకారం మేము చేస్తున్నామని గ్యాస్ ఏజెన్సీ వారు అన్నట్టుగా వాళ్ళు బాధపడుతూ వివరించారు. నిన్ననే వచ్చిన గ్యాస్ ను పైపుకు పెట్టేసి ఉదయం లేచే సరికి అది లీక్ అవుతుందని తెలియక అవృద్ధ దంపతులు సిలిండర్ను ఆన్ చేయగా అది ఒక్కసారిగా పేలింది దానికి కారణం సిలిండర్ వాచర్ను చెక్ చేసి మాత్రం పెట్టాలి అలాంటిది రోడ్డుమీద సిలిండర్ ఇచ్చి పోతా ఉన్నారు. గ్యాస్ ఏజెన్సీ వారికి వినియోగదారుల రక్షణ కంటే డబ్బే ముఖ్యం అన్నట్టుగా నడుస్తున్నారు.వినియోగదారుడి సిలిండర్ ఎక్కడైతే వంట చేసుకుంటారో అక్కడ వెలిగించి ఇవ్వాల్సిన బాధ్యత ఉన్న ఆ సప్లై చేసే మనుషులు కనీసం సిలిండర్ను లోపటికి కూడా ఇవ్వకపోవడం వల్లనే ఇదంతా జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ బదితులకి ఈ గ్యాస్ ఏజెన్సీ వారితో ఇన్సూరెన్స్ వచ్చేలాగా ప్రయత్నం చేయాలని ఆ గ్రామస్తులు మీడియా ముందు వాపోయారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య..

### గురుకుల పాఠశాల ముందు కుటుంబసభ్యుల ఆందోళన

సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న వైష్ణవి అనే విద్యార్థిని హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు సూర్యాపేటలోని 9వ వార్డులోగల ఎన్టీఆర్ కాలనీ వాసిగా తోటి విద్యార్థినిలు తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్య సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, వైష్ణవి మృతిపై తమకు అనుమానాలు ఉన్నాయని, నిజనిర్ధారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆమె కుటుంబసభ్యులు, బంధువులు డిమాండ్ చేశారు. ఆ మేరకు గురుకుల పాఠశాల ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. అదేవిధంగా సూర్యాపేట పెన్ పహాడ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దాంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

# ట్రాక్టర్ ఢీ కొని ఐదేండ్ల బాలుడి మృతి.. తల్లికి తీవ్ర గాయాలు

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ట్రాక్టర్ ఢీ కొని ఐదేండ్ల బాలుడు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన జిల్లాలోని మహబూబాబాద్ మండలం రెడ్యాలలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బంధువుల ఇంటికి ఫంక్షన్ కి వచ్చిన రోడ్డుపై వెళ్తున్న సాత్విక్(5) అనే బాలుడిని వెనుక నుంచి ట్రాక్టరు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తల్లిని దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అయోధ్యకాండ అఖండ పారాయణంతో మార్మోగిన తిరుమలగిరులు

తిరుమల : లోక కల్యాణార్థం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై ఆదివారం నిర్వహించిన 7వ విడత అయోధ్యా కాండ అఖండ పారాయణం తో తిరుమలగిరులు మార్మోగాయి. ఇందులో 22 నుంచి 25వ సర్గల వరకు గల 155 శ్లోకాలను పండితులు పారాయణం చేశారు.

యోగవాసిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాల పారాయణతో భక్తులు భక్తిభావంతో పులకరించిపోయారు. ధర్మగిరి వేద విజ్ఞానపీఠానికి చెందిన పండితులు శేషాచార్యులు, అనంత, మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన వేద పారాయణదారులు, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన నాగరాజు బృందం రామనామ సంకీర్తనను కార్యక్రమ ప్రారంభంలో, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు రఘునాథ్ బృందం ' పాహిరామ ప్రభో, పాహిరామ ప్రభో' సంకీర్తనను ఆలపించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, పండితులు, భక్తులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో కన్నెర్రజేసిన పల్లిరైతు.. మార్కెట్ కార్యాలయం ధ్వంసం

నాగర్‌కర్నూల్ : కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులు ఆందోళన బాటపట్టారు. అప్పుజేసి ఆరుగాలం శ్రమించిన పంటలకు గిట్టుబాటులేక ఆగ్రహంతో రోడ్డెక్కారు. ఆదివారం జిల్లాలోని అచ్చంపేటలో వేరుశనగ రైతులు గిట్టుబాటు ధర కోసం ఉద్యమించారు. ఎంతో కష్టపడి పంటను మార్కెట్‌కు తరలిస్తే పట్టించుకునే నాథుడే లేడనే ఆగ్రహంతో వ్యవసాయ కార్యాలయం అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. మార్కెట్ చైర్ పర్సన్ పై దాడికి పాల్పడ్డారు. అంబేద్కర్ చౌరస్తాలో చైర్‌పర్సన్‌ను నిర్భందించి రాస్తారోకో చేపట్టారు. గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని నినదించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రానీలో'..

# ఇంట్రెస్టింగ్‌గా ట్రైలర్




టాలీవుడ్ కమెడియన్ అభినవ్ గోమఠం ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా..!' కామెడీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమాకు తిరుపతి రావు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకోగా పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. గోదావరి ప్రాంతంలో ఉన్న ఒక చిన్న పలెటూళ్లో మనోహర్ (అభినవ్ గోమఠం) అనే వ్యక్తి గొప్ప పెయింటర్ అవ్వాలని.. అలాగే తన ఊరిలోనే దానిపై మంచి బిజినెస్ పెట్టి లైఫ్ లో సెటిల్ అవుదామని కలలు గంటూ ఉంటాడు. ఈ క్రమంలో పరిచయమైన ఉమాదేవి తన కి ఎలా సహాయపడింది. మధ్యలో వీళ్ళ లవ్ ట్రాక్ ఏంటి? అసలు మనోహర్‌కు తాను కలలు గన్న జీవితం దొరుకుతుందా లేదా అనేది తెలియాలంటే ఈ సినిమా చూడా ్సందే. ఇక ఈ సినిమాను ఫిబ్రవరి 23న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటిం చారు.కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యాన ర్‌పై వంశీ నందిపాటి సమర్పణలో ఆరేం రెడ్డి, ప్రశాంత్, భవాని కాసుల నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు రచన దర్శకత్వం: తిరుపతి రావు. నిర్మాతలు: ఆరెం రెడ్డి, ప్రశాంత్ వి, భవానీ కాసుల. : సంజీవ్ : శామ్యూల్ : సిద్దార్థ స్వయంభూ ఎడిటర్: రవితేజ గిరిజాల. డైలాగ్స్: రాధా మోహన్ గుంటి ప్రొడక్షన్ డిజైనర్: శరవణన్ వసంత్. సాహిత్యం: కిట్టు విస్సప్రగడ. గాయకులు: శ్రీరామ్, హేమచంద్ర.

# అలాంటివాళ్లను చూస్తే నాకు అసహ్యం..



## కళాప్రక్రియలను కళాత్మకంగానే చూడాలి: భూమీ పెడ్నేకర్

'పురుషాధిక్యత అనే కాన్సెప్ట్ గురించి మాట్లాడటానికి కూడా నేను ఇష్టపడను. స్త్రీని తక్కువ చేసి ఎవరు మాట్లాడినా నేను భరించలేను. అలాంటివాళ్లను చూస్తే నాకు అసహ్యం. అయితే.. కోపం అర్థవంతంగా ఉండాలి. స్పందనలో నిజాయితీ ఉండాలి. మనకు నచ్చిందే కరెక్టని వాదించడం మూరత్వం అవుతుంది.కళాప్రక్రియలన్నింటినీ కళాత్మకంగానే చూడాలి. కళాకారులకు విశాల దృక్పథం అవసరం' అంటూ తన మనసును ఆవిష్కరించింది భూమీ పెడ్నేకర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' సినిమాపై వస్తున్న విమర్శలపై ఆమె పై రీతిగా స్పందించింది. ' సందీప్‌రెడ్డి వంగా కథను దృష్టిలో పెట్టుకొని మనం మాట్లాడాలి. కథ అంటే వ్యక్తిత్వాల సమాహారం. అవి విభిన్నంగా ఉంటాయి. దాన్ని మనం కళారూపంగా చూడాలే తప్ప, అదేదో మన సమస్యగా భావించి మాట్లాడకూడదు. తను అనుకున్న వ్యక్తిత్వాలను సందీప్ అద్భుతంగా తెరపై ఆవిష్కరించాడు. ఆ విధంగా అతడ్ని అభినందించాలి. తన నుండి అన్నీ ఇలాంటివే వస్తాయని అనుకోకూడదు. తను మంచి దర్శకుడు. దీనికి భిన్నమైన సినిమా కూడా అతన్నుంచి ఆశించొచ్చు. నా వరకు ఒక నటిగా చెబుతున్నాను. ఇందులో నటించిన నటీనటులందరూ అద్భుతంగా నటించారు. సినిమాను సినిమాగా చూడండి' అంటూ చెప్పుకొచ్చింది భూమి పెడ్నేకర్.

## నిఖిల్ కోసం హార్స్ రైడింగ్

# నేర్చుకుంటున్న సంయుక్త మీనన్

ప్రస్తుతం ఉన్న టాలీవుడ్ హీరోయిన్స్‌లో మంచి సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక అంటే వెంటనే గుర్తొచ్చేది నటి సంయుక్త మీనన్. తెలుగులో ఇప్పటివరకు సంయుక్త చేసిన అని సినిమాలు విజయాలే. బీమ్లానాయక్, బింబిసార, సర్, విరూపాక్ష రీసెంట్‌గా వచ్చిన 'డెవిల్' ఇలా ప్రతి సినిమాతో మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలలో నటిస్తుంది. అందులో ఒకటి నిఖిల్ హీరోగా వస్తున్నా స్వయంభు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమా కోసం నిఖిల్ గుర్రపు స్వారీ నేర్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా సంయుక్త మీనన్ కూడా హార్స్ రైడింగ్ మొదలుపెట్టింది. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో ఒక స్పెషల్ పోస్ట్ పెట్టింది. 2024 నా గురించి.. నా జీవితం గురించి చాలా విషయాలు నేర్పించింది. జీవితంలో సాహసాలు చేయడమంటే నాకు చాలా ఇష్టం. నాకంటూ సౌకర్యవంతమైన వాతావరణాన్ని ఏర్పరచుకుని అందులోనే ఉండాలనుకోను.. కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను. నటిగా నేను కొత్త విషయాలను నేర్చుకోవాలనుకుంటున్నాను అలాగే వాటిని అమలు చేయాలనుకుంటున్నాను. రోజువారీ జీవితంలో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. నేను ప్రస్తుతం నా తదుపరి చిత్రం స్వయంభు కోసం గుర్రపు స్వారీ నేర్చుకుంటున్నాను.. నన్ను నమ్మండి ఈ ప్రయాణం ఖచ్చితంగా అద్భుతంగా ఉంటుంది. గుర్రంపై ప్రయాణం చేయడం నాకు చాలా ఇష్టం. మనశ్శాంతిగా ఉంటుంది. గుర్రపు స్వారీ ప్రతి అడ్డంకిని తొలగిస్తున్నట్లు అనిపిస్తుంది అంటూ సంయుక్త రాసుకొచ్చింది. స్వయంభు చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్. స్వయంభు చిత్రానికి కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నాడు.



## 'ఈగల్' సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్న

# 'మిస్టర్ బచ్చన్' టీమ్



టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ కథానాయకునిగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'ఈగల్'. ఈ సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. మూవీ చూసిన ప్రేక్షకులు ఈగల్‌లో రవితేజ నటన హైలెట్‌గా నిలిచిందని చెబుతున్నారు. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా సక్సెస్ వేడుకలను మిస్టర్ బచ్చన్ టీమ్ సెలబ్రేట్ చేసుకుంది.గబ్బర్ సింగ్ ఫేమ్ హరీష్ శంకర్‌తో రవితేజ మిస్టర్ బచ్చన్ అనే మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. తాజాగా ఈ షూటింగ్ సెట్‌లోనే మేకర్స్ రవితేజతో 'ఈగల్' సక్సెస్ వేడుకలను చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడయాలో వైరల్ అవుతున్నాయి.

## యాక్షన్ మోడ్‌లో

# ప్రియమణి..

## 'భామా కలాపం 2' ట్రైలర్ రిలీజ్




టాలీవుడ్ హీరోయిన్ ప్రియమణి ప్రధాన పాత్రలో నటించి మంచి విజయం అందుకున్న చిత్రం 'భామా కలాపం'. 2022లో నేరుగా ఓటీటీలో విడుదలైన ఈ చిత్రం మంచి ప్రేక్షకాదరణ పొందింది. ఇక ఈ బ్లాక్ బస్టర్‌కు సీక్వెల్‌గా 'భామా కలాపం 2' రానున్న విషయం తెలిసిందే. ఇందులో కూడా ప్రియమణి ప్రధాన పాత్ర పోషించగా అభిమన్యు దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. అనుపమ (ప్రియమణి) తన సొంత యూట్యూబ్ ఛానల్ ద్వారా వచ్చిన మనీతో హోటల్ పెట్టుకుందామనుకుంటుంది. ఈ క్రమంలోనే కుకింగ్ ఐడల్ 2023 సీజన్ స్టార్ అవుతుంది. అయితే కుకింగ్ ఐడల్ 2023లో పాల్గొనడానికి వెళ్లిన అనుపమ అక్కడ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంది. అసలు అనుపమకు డ్రగ్స్‌కు సంబంధం ఏంటి అనే విషయాలను తెలుసుకోవాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఇక ఈ సినిమా ఫిబ్రవరి 16 నుంచి ఆహాలో డైరెక్ట్‌గా స్ట్రీమింగ్ కానుంది.



## మహేశ్.. నీకోసం ప్రపంచం

# ఎదురుచూస్తోంది!

తెలుగు సినిమాకోసం ప్రపంచం ఎదురుచూసేలా చేసిన దర్శకుడు రాజమౌళి. ఆయన సూపర్‌స్టార్ మహేశ్‌బాబుతో చేయనున్న సినిమాకోసం ప్రపంచమే ఆసక్తిగా ఎదురుచూస్తున్నది. రచయిత విజయేంద్రప్రసాద్ పలు వేదికలపై ఈ సినిమా గురించి కొత్త కొత్త అప్‌డేట్లు ఇస్తూ ప్రేక్షకుల్లో ఆసక్తిని రెట్టింపులు చేస్తున్నారు.అమెజాన్ ఫారెస్ట్ నేపథ్యంలో ట్రజర్ హంట్ కథాంశంతో దర్శకుడు రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. ఈ అడ్వంచరస్ డ్రామా గురించి ఇప్పుడిప్పుడే కొత్త కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఈ సినిమాకోసం మహేశ్ తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకునే పనిలోవున్నారు. రాత్రింబవళ్లూ జిమ్ములోనే గడుపుతూ ఊహించని విధంగా మేకోవర్ అవుతున్నారు. తాజాగా తెలుస్తున్న వార్తేంటంటే.. ఇందులో మహేశ్ పూర్తి గడ్డంతో కనిపిస్తారట. అందుకోసం స్టయిల్‌గా గడ్డంపెంచే పనిలో ఉన్నారు సూపర్‌స్టార్.హాలీవుడ్ ట్రజర్ హంట్ చిత్రాలను తలదన్నేలా ఈ సినిమాను దర్శకధీరుడు తెరకెక్కించనున్నట్టు యూనిట్‌వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. కథతోపాటు మాటలు కూడా విజేంద్రప్రసాదే అందిస్తున్నట్టు తెలిసింది. తెలుగు చలనచిత్ర చరిత్రలో సూపర్‌స్టార్ కృష్ణ నటించినన్ని ట్రజంర్ హంట్ కథలు ఏహీరో నటించలేదన్నది నిజం. ఇప్పుడు తండ్రి బాటలోనే మహేశ్ కూడా ట్రజర్ హంట్ కథతోరానున్నారు. ఇంకా ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.

# కొత్త కారు కొన్న ఎన్టీఆర్ హీరోయిన్..

# ధర ఎంతో తెలుసా..?



యమదొంగ, చింతకాయల రవి, కింగ్, కేడి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది మలయాళ భామ మమతామోహన్ యమదొంగ, చింతకాయల రవి, కింగ్, కేడి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది మలయాళ భామ మమతామోహన్ దాస్ . ఈ బ్యూటీ తెలుగు సినిమాలలో కనిపించక చాలా కాలమే అవుతున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా జగపతిబాబు హీరోగా వచ్చిన రుద్రాంగి సినిమాతో తెలుగులో మెరిసింది. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టార్‌గా మిగిలింది. అయితే తాజాగా ఈ భామ కొత్త స్పోర్ట్స్ కారును కొనుగోలు చేసింది. బీఎమ్‌డబ్ల్యూ %4 వీ40ఱ% స్పోర్ట్స్ కారును మమతా కొనుగోలు చేయగా.. ఇందుకు సంబంధించిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. ఇక ఈ కారు ఖరీదు అక్షరాల రూ.1.20 కోట్లు అని సమాచారం. ఇక గతంలో కూడా స్పోర్ట్స్ కారునే కొనుగోలు చేసింది ఈ బ్యూటీ. ఇక తన గ్యారేజ్‌లో ఇంతకుముందు ఫోర్చె911 కారెర్రా– ఉండగా.. తాజాగా బీఎమ్‌డబ్ల్యూ వచ్చి చేరింది.

# మీ అవినీతికి దండం

# నిర్మాణంలో ఉన్న భవనానికి అనుమతులు

- లంచాలతో ఇష్టం వచ్చినట్లు అనుమతులు ఇస్తున్న అధికారులు
- మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి నిర్వాకం
- లంచాలు ఇస్తే దేనికైనా సై అంటున్న అవినీతి తిమింగళాలు
- వీళ్లకు విజిలెన్స్ అంటే భయం లేదు, ఏసీబీ అంటే అసలే భయం లేదు
- ఈ అధికారుల అవినీతి ముందు ఏ శాఖ అధికారులైన తలదించాల్సిందే





**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి బాగోతాలు గురించి ప్రజా ప్రశ్న దినపత్రిక ఎప్పటినుంచో ఆధారాలతో సహా బయట పెడుతూనే ఉంది. కానీ ఉన్నత అధికారుల మౌనవైఖరి కారణంగా మల్కాజిగిరి లో అవినీతి అధికారుల రాజ్యం ఇంకా చలామణి అవుతూనే ఉంది. అవినీతి అక్రమాలపై పత్రికలో కథనాలు వస్తే అధికారులు చాలా అవమానంగా భావించి అవినీతి అక్రమాల జోలికి వెళ్లరు ఉన్నత అధికారుల భయం చర్యలు తీసుకుంటారన్న ఆందోళన ఉంటుంది కానీ మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు అవన్నీ ఏమీ లెక్క చేయరు వాళ్లకు కావలసింది డబ్బు డబ్బు అవినీతి అక్రమాలు అంటే వాళ్లకు ఎంతో ఇష్టం ఉన్నత అధికారులు సైతం మౌనం వహించి వీళ్లను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ కట్టడాలపై కేవలం రాజకీయ ఒత్తిడి కారణంగానే అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టారని గతంలో కూడా ప్రజాప్రశ్న చెప్పింది. ఇది ఇప్పుడు నిజంగా రూపం దాల్చింది అనే అనుకోవచ్చు. కేవలం రాజకీయ ఒత్తిడితో టౌన్ ప్లానింగ్ అధికారులు మేకపోతు గాంభీర్యం చూపుతూ కొన్ని నిర్మాణాలను ఎంచుకుని అక్రమాలపై తమ ఉత్తుత్తి వైఖరి చాటే ప్రయత్నం చేసారు. కానీ నిజానికి లక్షలలో లంచాలు తీసుకుంటూ అవినీతి అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. ఒక వైపు వక్ఫ్ భూములలో నిర్మాణాలకు అనుమతులు, మరో వైపు రోడ్డు ఆక్రమించుకున్న వారికి అనుమతులు ప్రభుత్వ భూములలో సైతం అనుమతులు ఇచ్చేసిన ఘనత మన మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులది. ఉదాహరణకు , నూతన నిర్మాణం అనుమతులు కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో లబ్ధిదారుడు తమ ఇంటి పత్రాలు లొకేషన్ తో సహా టిఎస్ బి పాస్ లో పొందుపరుస్తారు. పెట్టుకున్న దరఖాస్తులు అందుకున్న అధికారి సంబంధిత లొకేషన్ కి వెళ్లి ఇన్స్పెక్షన్ చేసి సంబంధిత ప్లాట్ ఫోటోలను అప్లోడ్ చేయాల్సిన అవసరం ఉంటుంది కానీ మన అధికారులు మాత్రం వేరే ప్లాట్ ఫోటోలు పొందుపరిచి అప్పటికే నిర్మించబడిన ఇంటికి నూతనంగా అనుమతులు ఇస్తారు ఇదే మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి సత్తా అని స్థానికులు చెబుతున్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి 140వ డివిజన్ బాల సరస్వతి నగర్ ఇంటి నెంబర్ 6-140 లో ఇంటి నిర్మాణం కోసం 23 జనవరి 2024 లో ఒక వ్యక్తి దరఖాస్తు పెట్టుకుంటాడు, దీని వెనక ఒక పైరవీ దారుడు అధికారులతో పైరవీ చేసుకుని అప్పటికే నిర్మించబడిన ఇంటికి ఖాళీ స్థలంగా చూపించి 1 ఫిబ్రవరి 2024 నాడు స్టిల్ట్ 2 అనుమతులు జారీ చేస్తారు. ప్రభుత్వ సెలవులు మినహాయించి కేవలం ఆరు రోజుల్లో మాత్రమే మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు సంబంధిత అనుమతులు జారీ చేయడం చూస్తే ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన టిఎస్ బిపాస్ పథకంలో ఎన్ని లోపాలు ఉన్నాయో అనే అనుమానం సగటి వ్యక్తికి కలిగేలా ఉంది. ల అవినీతి అక్రమాలకు దర్జాగా మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ సెక్షన్ ఆఫీసర్ పాల్పడుతున్న వీళ్ళపై చర్యలు తీసుకునే ధైర్యం విజిలెన్స్ అధికారులకు ఉన్నత అధికారులకు లేకపోవడంతో ఈ అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతున్నాయి అవినీతి అక్రమాలు. ఏది ఏమైనా ఉన్నతాధికారుల కనుసైగల్లో ఈ అవినీతి ఆక్రమాలు జరుగుతున్నాయని వీళ్ళకు అందుతున్న మామూళ్లలో వాళ్లకు సైతం వాటాలు ఉన్నాయన్న స్థానికుల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**- జోనల్ కమిషనర్ రవి కిరణ్**

- ప్రజల సమస్యల పరిష్కారమే అధికారుల లక్ష్యం
- సర్కిల్ పరిధిలో సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి




**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** నార్త్ జోన్ పరిధిలోని ఉన్న సర్కిల్లో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు చేస్తే వెంటనే పరిష్కరిస్తామని జోనల్ కమిషనర్ రవి కిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని సమస్యల పరిష్కారమే అధికారుల లక్ష్యమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. నార్త్ జోన్ పరిధిలోని సికింద్రాబాద్, మల్కాజిగిరి, అంబర్పేట్, బేగంపేట్, ముషీరాబాద్ సర్కిల్ ల ప్రజలు ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని కాలనీలు, బస్తీలు, నియోజకవర్గాలు చేసుకోవాలని జోనల్ కమిషనర్ రవి కిరణ్ పిలుపునిచ్చారు.

## లోక్‌సభ ఎన్నికల్లో 370 స్థానాలకు పైగా గెలుస్తాం



**న్యూఢిల్లీ(ప్రశ్న న్యూస్) :** ప్రధాని నరేంద్ర మోదీ మధ్యప్రదేశ్‌లో ఆదివారం లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గిరిజన ప్రాబల్య జబువలో జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ బీజేపీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో 370 స్థానాలకు పైగా గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు.గత ఎన్నికలతో పోలిస్తే ప్రతి బూత్‌లో బీజేపీకి 370 ఓట్లు అదనంగా వేయాలని, కాషాయ పార్టీకి 370కి పైగా స్థానాలు వచ్చేలా చొరవ చూపాలని ఓటర్లకు మోదీ విజ్ఞప్తి చేశారు. తాను జబువకు లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం రాలేదని, మీ సేవకుడిగా వచ్చానని అన్నారు. తాను లోక్‌సభ ఎన్నికల ప్రచార శంఖారావం పూరించేందుకే వచ్చానని కొందరు మాట్లాడుకుంటున్నారని కానీ తాను ఓట్ల కోసం రాలేదని మోదీ చెప్పారు. మధ్యప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకే తాను ఇక్కడకు వచ్చానని చప్పారు. కాంగ్రెస్ పార్టీకి కేవలం ఎన్నికల సమయంలోనే పేదలు, రైతులు గుర్తుకొస్తారని అన్నారు.

# నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లు



## గాలిలో దీపంలా ప్రజల ప్రాణాలు

- మినరల్ వాటర్ పేరున సాధారణ వాటర్
- అదుపు లేని అడ్డగోలుగా దందా - జబ్బులు 'కొని' తెచ్చుకుంటున్న జనాలు
- వాటర్ ప్లాంట్లకు బీఐఎస్, ఐఎస్ఐ క్వాలిటీ గుర్తింపు తప్పనిసరి
- ట్రేడ్ లైసెన్స్‌తో వేలకు పైగా వాటర్ ప్లాంట్ల నిర్వహణ
- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపమే ఇందుకు కారణం
- తనిఖీలు, చర్యలు మరిచిన అధికారులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మానవులు జీవించాలంటే పీల్చే గాలి తర్వాత అత్యంత ముఖ్యమైనది తాగునీరు. ఒకప్పుడంటే చెరువు, తాగునీటి బావి, లేదా కొలాయి నీరు తాగేవారు. కాని కాలాను గుణంగా ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చింది. ఫలితంగా ఇప్పుడు నగరం నుంచి మొదలు మారమూల గ్రామం వరకు అం దరు మినరల్ వాటర్ తాగుతుండడంతో నానాటికి మినరల్ వాట ర్ కు డిమాండ్ పెరుగుతుండటంతో తాగునీటి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. పెట్టుబడి తక్కువ, రాబ డి ఎక్కువ ఉండటంతో వ్యాపారులు జనరల్ వాటర్, ప్యూరిఫైడ్ వాటర్‌నే మినరల్ వాటర్‌గా పేర్లు మార్చి వాటర్ క్యాన్‌ను రూ. 50 వరకు విక్రయిస్తున్నారు. సాధారణ నీళ్లల్లో రసాయనాలు కలిపి మినరల్ వాటర్‌గా అమ్ముతున్నట్టు పలు ఆరోపణలున్నా యి. ఎఫ్ఎస్ఎస్ఐలైసెన్స్‌లులేకుండానేప్యూరిఫైడ్ పేరుతో అ మ్మ కాలు జరుపుతుండటం విస్మయం కలిగిస్తోంది. ఇంత జరుగు తు న్నఅధికారులు మాత్రం నీయమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు

### అధికారులకు తెలిసినను మౌన వ్రతం

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా చేస్తున్నామని గత ప్రభుత్వం చేసుకున్న ప్రచారంతో గతంలో గ్రామాలు, పట్టణాల్లో ఉండే రక్షిత తాగునీటి సరఫరా వ్యవస్థ నామ రూపాల్లేకుండా తుడిచిపెట్టుకు పోయింది. దీంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితిల్లో మినరల్ వాటర్ తాగేందుకు అలవాటు పడ్డారు. ఇదే అదునుగా ప్రజల అవసరాన్ని వాటర్‌ప్లాంట్ల నిర్వాహకులు క్యాష్ చేసుకుంటున్నారు. నానాటికీ డిమాండ్ ఎక్కువ అవుతుండటంతో నీళ్లల్లో రసాయనాలు కలిపి విక్రయిస్తున్నారు. వాటినే మినరల్ వాటర్ అనుకుని ప్రజలు తాగుతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఈ నీటిని తాగి అనేక జబ్బులను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

### ప్లాంట్లకే బీఐఎస్ గుర్తింపు తప్పని సరి

నాణ్యమైన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే బీఐఎస్(బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) నిబంధనలు కచ్చితంగా ఉండాలి. ఇలా వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయాలంటే కనీసం రూ. 20లక్షల వరకు ఖర్చవవుతుంది. బీఐఎస్ వాటర్‌ప్లాంట్‌లో కెమిస్ట్రీ విద్యార్హత కలిగిన శాస్త్రవేత్త పర్యవేక్షణలో వాటర్ ప్లాంట్ నిర్వహించాల్సి ఉంటుంది. కాని పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లకు అవసరమైన అనుమతులు ఉన్నాయా అనే ప్రశ్నాకు సమాధానం లేదు. దీనిపై సంబందిత అధికారులు సైతం మౌనం పాటించడం గమనార్హం. ఆహార కల్తీ నివారణశాఖ, నగరపాలక, పురపాలక, గ్రామ పంచాయతీ వంటి ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపాన్ని వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు తమకు అనుకూలంగా మార్చుకొని వాటర్ ప్లాంట్ కు బీఐఎస్, ఆహార కల్తీ నివారణ శాఖ వ్యాపార లైసెన్స్‌లు లేకుండానే కేవలం నగరపాలక, పురపాలక, గ్రామ పంచాయతీల ద్వారా ట్రైడ్ లైసెన్స్‌లు తీసుకొని రూ. 20లక్షలతో నిర్మించాల్సిన వాటర్ ప్లాంట్‌లను కేవలం రూ. 2 లక్షలతో కొద్దిపాటి ఫిల్టర్లు, కెమికల్స్ తీసుకొచ్చి వాటితో మినరల్ వాటర్ విక్రయిస్తు వేలకు పైగా వాటర్‌ప్లాంట్స్, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లుగా చెలామణి అవుతున్నాయి. బీఐఎస్ నిబంధనల మేరకు ఒక వాటర్ క్యాన్ వాటర్ తయారు చేయాలంటే రూ. 20 వరకు వ్యయం జరుగుతుంది. కానీ కేవలం మూడు రూపాయల వ్యయంతో సాధారణ వాటర్ ప్లాంట్ నుంచి తాగునీరు పార్శిల్ చేసి రూ. 20కు అమ్మకాలు జరుపుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఇక వాటర్‌ప్లాంట్స్‌లో కొంత వ్యాపార అనుభవం కలిగిన వారు ఏకంగా తప్పుడు ఐఎస్ఐ ముద్రలను వేసి మరి అమ్మకాలు చేస్తు ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుచున్నారు.

### తగ్గుతున్న నాణ్యతా ప్రమాణాల వాటర్ ప్లాంట్లు

బీఎస్ఐ, ఐఎస్ఐ నాణ్యత కలిగిన ప్లాంట్ల పేరున సాధారణ వాటర్ ప్లాంట్ల సంఖ్య ఎక్కువగా కావడం, వాటిని అడ్డుకునే వ్యవస్థలు నీరుకారడంతో వాటి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

దీంతో ఐఎస్ఐ వాటర్ ధరకు సమానంగా ప్యూరిఫైడ్ వాటర్ అమ్మకాలు జరుగుతున్నాయి.

దీంతో నాణ్యతా ప్రమాణాలు పాటించే తాగునీటి కంపెనీలు సైతం ఐఎస్ఐ ప్రమాణాలు తగ్గించి సాధారణ వాటర్ ప్లాంట్స్‌గా మార్చుకున్నారు.

### నో సీల్ - నో లేబెల్

మినరల్ వాటర్ క్యాన్‌లకు తప్పనిసరిగా కంపెనీ సీల్‌తో పాటుగా వాటర్ క్యాన్‌లో ఏ మేరకు టీడీఎప్ ఉందనే విషయాన్ని నమోదు చేయాల్సి ఉంటుంది. బహిరంగంగానే ఎటువంటి సీల్, లేబుల్స్ లేకుండానే వాటర్ అమ్మకాలు జరుగుతున్నా అడిగే అధికారులే కరవయ్యారు. ఏకంగా ఉన్నతాధికారుల కార్యాలయాలకే సీల్, లేబుల్ లేని నీటి క్యాన్లను సరఫరా అవుతున్నా పట్టించుకునే వారు లేరు. ఇక సామాన్య ప్రజల సంగతి అర్థం చేసుకోవచ్చు.

### దాడులు చేయడం పూర్తిగా మరిచిన అధికారులు

నిబంధనలను తుంగలో తొక్కి ఎంలాంటి అనుమతులు లేకుండా జనరల్ వాటర్ కు కొన్ని రసాయణాలు కలిపి మినరల్ వాటర్ గా అమ్ముకుంటున్న బోగస్ వాటర్ ప్లాంట్లపై అకస్మిక దాడులు జరిపి నీటి నాణ్యత, వాటర్‌ప్లాంట్స్ పనితీరుపై పర్యవేక్షించాల్సిన సంబందిత అధికారులు తమ విధులను మరిచి నిద్రపోవడం వల్ల బోగస్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అన్ని అనుమతులతో కలిపి బీఎస్ఐ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి రూ. 20లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. వాటర్ ప్లాంట్‌లో కెమిస్టు సాంకేతిక అనుభవం కలిగిన ఉద్యోగి సైతం ఉండాలి. కానీ మినరల్ వాటర్ ప్లాంట్ పేరుతో తాగునీటి అమ్మకాలు చేస్తుండగా జనాలు మాత్రం మినరల్ వాటర్‌గా నమ్మి వాటర్ తాగి రోగాల బారిన పడుతున్నారు. అనుమతి లేని వాటర్‌ప్లాంట్స్ పై సంబందిత అధికారులు అకస్మిక దాడులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బోగస్ ప్లాంట్ల పై కేసులు నమోదు చేసి తాగునీటి కల్తీ

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588